Published from Ananthapuramu

RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





వైభవంగా ప్రారంభమైన శ్రీ వారాహీదేవి నవరాత్రులు ఉత్సవాలు*

అనంతపురము ANANTHAPURAMU

సంపుటి:02 | సంచిక:272 | శుక్రవారం | జూన్ 27, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.02 | Issue No.272 | Friday | 27 June 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రూ.25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ



**-ప్రత్యక్షంగా 5 వేలు, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి**

**-లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీల ఏర్పాటు**

**-25 నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీలు**

**-విద్యార్థులను భాగస్వాములు చేసేలా ప్రణాళికలు**

**-ఆకర్షణీయంగా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0**

**-తుది పాలసీ రూపకల్పనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

స్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రపథాన నిలపడంతో పాటు, రూ. 25 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించేలా ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0ని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. పెట్టుబడుల లక్ష్యం నెరవేరితే ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. లేపాక్షి, తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి...2025 - 2035 కాలానికి సంబంధించి స్పేస్ రంగంలో వ్యూహాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. గురువారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యాసంస్థలను ఇందులో భాగస్వాములు చేయడం ద్వారా విద్యార్థులు ఈ రంగం వైపు ఆకర్షితులు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే ప్లగ్ అండ్ ప్లే విధానంలో వినియోగించుకునేలా కామన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కల్పించాలని, ఇందుకోసం టెక్నికల్ కమిటీ నియమించాలని ఆదేశించారు. కమ్యునికేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్న సంస్థలను ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని చెప్పారు. ఎలక్ట్రానిక్స్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్, డ్రోన్లకు సంబంధించి టెక్నాలజీ అనుసంధానం జరగాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదే : సమీక్షలో ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారు, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. స్పేస్ విజన్ పాలసీ-2047 కింద కేంద్ర ప్రభుత్వం పలు కీలక ప్రాజెక్టులు చేపడుతోందని... అలాగే స్టార్ లింక్, స్పేస్ ఎక్స్, బ్లూ ఆరిజన్ వంటి ప్రైవేట్ ఆపరేటర్లు ఈ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్నారని... భవిష్యత్ అంతా స్పేస్ రంగానిదేనని సోమనాథ్ ముఖ్యమంత్రికి తెలిపారు. 45 శాతం వరకు రాయితీలకు ప్రతిపాదనలు : స్పేస్ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందు కు వచ్చే సంస్థలకు మరింత మెరుగ్గా పెట్టుబడి రాయితీ ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

రూ.కోటి నుంచి రూ.2.5 కోట్ల వరకు మైక్రో, రూ.2.5 కోట్ల నుంచి రూ.25 కోట్ల వరకు స్మాల్, రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు మీడియం, రూ.125 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు లార్జ్ కేటగిరీలుగా పెట్టుబడులను విభజించారు. రూ.500 కన్నా ఎక్కువ పెట్టుబడులను మెగా కేటగిరీ కింద పరిగణిస్తారు. 25 శాతం నుంచి 45 శాతం వరకు పెట్టుబడి రాయితీ ఇచ్చేలా ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. అలాగే ఇందులో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే అంశంపైనా సమీక్షలో చర్చించారు.

మిగతా 2లో

**మూలధన వ్యయానికి మరింత ప్రాధాన్యం**

2

ఆర్థిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

## డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపిస్తున్నాం:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,రాజమండ్రి

రాజమండ్రిలో అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. పుష్కర ఘాట్ వద్ద రూ.94.44 కోట్ల వ్యయంతో అఖండ గోదావరి ప్రాజెక్టును చేపట్టారు. దీంతో చారిత్రక నగరం రాజమహేంద్రవరం ఇకపై పర్యాటక శోభను సంతరించుకోనుంది. పుష్కరాల నాటికి ఇది పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఎంపీ పురందేశ్వరితో పాటు తదితరులు పాల్గొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్నో ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసుకుంటున్నామని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. ఏపీలో ప్రాజెక్టుల రూపకల్పనకు చంద్రబాబు, పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం ఆనందదాయకమని చెప్పారు. ప్రధాని నాయకత్వంలో దేశంలో పర్యాటకం అభివృద్ధి వేగవంతమైందన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి పరుగులు పెడుతోందని గజేంద్రసింగ్ షెకావత్ వివరించారు.పెద్దఎత్తున మౌలిక సదుపాయాల




కల్పనతో పర్యాటకులను మరింత ఆకర్షించే ప్రక్రియ కొనసాగుతోందని షెకావత్ తెలిపారు. సందర్శకులకు మంచి వసతి, ఆహారం, సులభతర రవాణా కీలకమని చెప్పారు. వారికి మరిన్ని వసతులు కల్పించడంలో వేగంగా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక ఆతిథ్యానికి భారతదేశం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని షెకావత్ వెల్లడించారు.

రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తీరం వెంబడి నాగరికత, భాష అన్నీ పెరుగుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు, ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతోమంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది అని గుర్తు చేశారు.

మిగతా 2లో



## రేవేంద్రపాడు విద్యార్థినికి మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆర్థికసాయం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థిని

మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ మెజార్టీతో రూ.91,413 చెక్కు అందజేత

కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని

ప్రజాభూమిప్రతినిధి,ఉండవల్లి:

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్ గా నిలిచిన విద్యార్థినికి మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రేవేంద్రపాడు ఎంపీటీసీ కొప్పుల మధుబాబు రూ.91,413 ఆర్థికసాయం అందించారు. దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు జడ్పీ హైస్కూల్ లో చదివిన గంపా ఉమామహేశ్వరి అనే విద్యార్థిని మొన్నటి పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 575 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు. దీంతో మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనిబరిచిన వారికి మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి లోకేష్ సాధించిన మెజార్టీతో నగదు బహుమతి అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీంతో ఇచ్చిన మాట ప్రకారం ఉండవల్లి నివా సంలో మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా రూ.91,413 చెక్కును సదరు విద్యార్థినికి అందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు అండగా నిలవడం పట్ల మంత్రి లోకేష్, టీడీపీ నేత మధుబాబుకు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా చేసి మోడీ తృప్తి పడితే సరిపోతుందా ?

**ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తృప్తి పడేలా ఒక్క ప్రకటన అయినా చేశారా?**

**విభజన హామీలపై మోసం చేసి, మీరు తృప్తి పడతారా ?:వైఎస్ షర్మిల**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:-

రాష్ట్ర రాజకీయాలు దారుణంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిళ అన్నారు. గురువారం ఉదయం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ" ఉన్న పార్టీలు అన్ని మోడీ తొత్తులే.

మిగతా 2లో

## డ్రగ్స్ పై యుద్ధం... ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం: సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు:-

రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వీటిపై యుద్ధం ప్రకటిస్తున్నామని, ఈ పోరాటంలో ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని, వారిని తొక్కుకుంటూ ముందుకెళతామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయి నియంత్రణ పూర్తిగా గాలికొదిలేశారని, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడినందుకు టీడీపీ కార్యాలయంపై దాడులు చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా గురువారం నాడు గుంటూరులో నిర్వహించిన వాకథాన్‌లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం శ్రీకన్వెన్షన్‌లో విద్యార్థులు, యువతతో జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. "రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ముఠా కక్షలకు తావులేదు.

మిగతా 2లో

## డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఫార్మా రంగాల్లో దేశానికే తలమానికంగా నిలుస్తోందని, అలాంటిది గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అది మనందరి వైఫల్యమే అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే డ్రగ్స్ మాఫియాకు గట్టి హెచ్చరిక చేశానని, తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు కన్నెత్తి చూసినా వారి వెన్ను విరుస్తామని స్పష్టం చేశానని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ''తెలంగాణ అంటేనే ఉద్యమాలు, పోరాటాలకు పురిటిగడ్డ. అలాంటి గడ్డ డ్రగ్స్‌కు నిలయంగా మారితే అది రాష్ట్రానికే అవమానకరం'' అని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుంటున్నారని, ఇది దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని హెచ్చ రించారు. శత్రుదేశాలు ఒక దేశాన్ని దెబ్బతీయడానికి ఎలాంటి మార్గాలైనా

మిగతా 2లో

ప్రజాభూమి

## కూటమి ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లోపించింది: జగన్

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను గాలికొదిలేసి, రాజ్యాంగ నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిధుల సమీకరణ పద్ధతులపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు.2025 జూన్ 25న ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) రెండో విడత నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీలు లేదా బాండ్లు) జారీని పూర్తి చేసిందని, 9.30 శాతం అధిక వడ్డీ (కూపన్) రేటుకు రూ. 5,526 కోట్లు సమీకరించిందని జగన్ తెలిపారు. దీంతో మొత్తం బాండ్ల విలువ రూ. 9,000 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏపీ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, నోటీసులు కూడా జారీ అయ్యాయని గుర్తుచేశారు. ఈ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను ప్రభుత్వ రెవెన్యూ వ్యయాల కోసం వినియోగిస్తున్నారని స్పష్టమవుతోందని ఆయన ఆరోపించారు.రాజ్యాంగ నిబంధనలను పూర్తిగా విస్మరించి, అపూర్వమైన రీతిలో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంఘటిత నిధిని వినియోగించుకునేందుకు అవకాశం కల్పించిందని జగన్ దుయ్యబట్టారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్వారా డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు జారీ చేసి, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ప్రమేయం లేకుండానే ప్రైవేటు వ్యక్తులు రాష్ట్ర ఖజానా నుంచి నిధులు విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204, 293(1) లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.

# సంపాదకీయం

## మళ్లీ వేడి పుంతలు తొక్కుతున్న బీహార్ రాష్ట్ర రాజకీయాలు



బీహార్ రాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడి పుంతలు తొక్కుతున్నాయి. మరో కొన్ని నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీలు రంగంలోకి దిగాయి. అధికార , ప్రతిపక్ష కూటములు తమ వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్న ఈ సమయంలో ఓ కొత్త రాజకీయ శక్తి బలంగా ఎదుగుతోంది. రాజకీయ వ్యూహకర్తగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రశాంత్ కిషోర్, తన సొంత పార్టీ 'జన సురాజ్' ద్వారా బీహార్ ప్రజలకు ప్రత్యామ్నాయంగా నిలవాలని సంకల్పించారు. తాజాగా భారత ఎన్నికల సంఘం జన సురాజ్ పార్టీకి ఎన్నికల గుర్తుగా 'స్కూల్ బ్యాగ్' ను కేటాయించింది. ఇది చిన్న విషయం లాగా కనిపించినా, దీని వెనుక గల ఆంతర్యం మాత్రం ఎంతో కీలకం. బీహార్ తరతరాలుగా వెనుకబాటులో పడిపోయిన విద్యావ్యవస్థకు పునర్జీవం పోసే సంకేతంగా ఈ గుర్తును తీసుకున్నట్లు కిషోర్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలతో, పార్టీ కమిటీ సూచనల ఆధారంగా గుర్తును ఎంపిక చేయడంలో తాము ప్రజలతో ఎంత దగ్గరగా ఉన్నామో వెల్లడించాలనుకున్నామన్నారు. విద్య, అభివృద్ధికి ప్రజల్లో అవగాహన పెంచే వ్యూహంగా 'స్కూల్‌బ్యాగ్' గుర్తు ఉండబోతుందని కిషోర్ విశ్వాసం వ్యక్తం చేశారు. 2022 అక్టోబర్ 2న మహాత్మా గాంధీ పాదయాత్రను గుర్తుచేసేలా చంపారన్ నుండి ప్రారంభించిన ప్రశాంత్ కిషోర్ పాదయాత్ర రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద స్పందన పొందింది. ఈ యాత్రలో ఆయన గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలను నేరుగా తెలుసుకొని ప్రజల ఆకాంక్షలను విన్నారు. వెనుకబాటుతనాన్ని తొలగించి బీహార్‌ను అభివృద్ధి మార్గంలో నడిపించడమే తన లక్ష్యమని కిషోర్ స్పష్టం చేశారు.ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన సురాజ్ పార్టీ 243 అసెంబ్లీ స్థానాల్లో కూడా పోటీ చేయనుందని ప్రకటించడం గమనార్హం. బీజేపీ-జేడీయూ కూటమి, ఆర్జేడీ-కాంగ్రెస్ మైత్రీ మధ్య పోటీలో జనం మూడో ప్రత్యామ్నా యాన్ని ఆశించాల్సిన అవసరం ఉందని కిషోర్ పేర్కొన్నారు.

ప్రజలు ఇప్పటికే మార్పు కోసం ఎదురు చూస్తున్నారని, పాత పార్టీల రాజకీయాల్లో విసుగొచ్చిందని, అదే సమయంలో కొత్త తరం ఆశయాలతో ముందుకు వస్తున్న జన సురాజ్ పార్టీపై ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారని ఆయన అన్నారు. తాము మార్పు తీసుకొచ్చేందుకు సమర్థులమని, ఎన్నికల్లో ప్రజలు ఈ మార్పును మద్దతు ఇస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. బీహార్‌లో ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ప్రశాంత్ కిషోర్ 'జన సురాజ్' పార్టీకి ఎన్నికల గుర్తుగా 'స్కూల్‌బ్యాగ్' కేటాయించడంలో ఉండే సందేశం స్పష్టమైనది.

ఇది విద్యకు, సమాన అవకాశాలకు, భవిష్యత్ అభివృద్ధికి సంకేతం. ప్రస్తుతం బీహార్ ప్రజలు ఏ వైపు మొగ్గు చూపుతారో చూడాల్సి ఉంది, కానీ 'జన సురాజ్' పార్టీ రాజకీయ వేదికపై ఒక కీలక పాత్ర పోషించనుందనేది స్పష్టంగా కనిపిస్తోంది.

# రూ.25 వేల కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో స్పేస్ పాలసీ

మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీకి లేపాక్షి స్పేస్ సిటీ :రాష్ట్రంలో రెండు స్పేస్ సిటీలు నిర్మించాలని కొత్త పాలసీలో నిర్దేశించారు. 500 ఎకరాల్లో ఏర్పాటు కానున్న లేపాక్షి స్పేస్ సిటీలో డిజైన్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధానత్య ఇస్తారు. ఆర్ అండ్ డి, స్పేస్ స్టార్ట్ అప్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్పేస్ అప్లికేషన్లు-సేవలకు సంబంధించి సంస్థలు ఏర్పాటు కాను న్నాయి. <

తయారీ రంగానికి తిరుపతి స్పేస్ సిటీ : తిరుపతి స్పేస్ సిటీని మాన్యుఫ్యాక్చరింగ్, లాంచ్ లాజిస్టిక్ సేవలు అందించే సంస్థల ఏర్పాటుకు కేటాయించారు. ఇక్కడ లాంచ్ వెహికల్ అసెంబ్లీ, శాటిలైట్-పేలోడ్ అసెంబ్లీ, మెకానికల్ సిస్టమ్-కాంపొనెంట్ మాన్యుఫాక్చరింగ్, ఎలక్ట్రానిక్-ఏవియానిక్స్ అసెంబ్లీ సంస్థలకే ఈ సిటీలో అవకాశం కల్పిస్తారు. బెంగళూరుకు సమీపంలో లేపాక్షి స్పేస్ సిటీ, శ్రీహరికోట - చెన్నయ్‌కు సమీపంలో తిరుపతి స్పేస్ సిటీ ఉండటం కలిసొచ్చే అంశం. తిరుపతి స్పేస్ సిటీ నుంచి – శ్రీహరికోటకు రోడ్ కనెక్టివిటీపైనా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

గ్లోబల్ స్పేస్ ఎకానమీలో 2 శాతం వాటా : గ్లోబల్ స్పేస్ ఎకానమీలో ప్రస్తుతం భారతదేశం కేవలం 2 శాతం వాటా కలిగి ఉంది. ఈరంగంలో 2033 నాటికి 44 బిలియన్ డాలర్ల పెట్టుబడుల సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇండి యా స్పేస్ పాలసీ-2023... 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అను మ తిస్తోం ది.

ఇండియా స్పేస్ విజన్-2047 కిం ద... శాటిలైట్ల తయారీ, రిమోట్ సెన్సిం గ్ శాటిలైట్ల లాంచింగ్, చంద్రయాన్ 4, వీనస్ ఆర్బిటరీ మిషన్, మార్స్ ల్యాండర్ మిషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లయిట్-స్పేస్ స్టేషన్, నెక్స్ట్ జెనరేషన్ లాంచ్ వెహికల్ (NGLV), శ్రీహరికోటలో 3వ లాంచ్ ప్యాడ్ నిర్మాణం వంటివి లక్ష్యాలు. 2040 కల్లా చంద్రుడిపై మనిషి అడుగుపెట్టాలనేది ఆశయం. కేంద్ర లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం 'ఆంధ్రప్రదేశ్ స్పేస్ పాలసీ 4.0'ను రూపొందిస్తోంది



## మూలధన వ్యయానికి మరింత ప్రాధాన్యం

### ఆర్థిక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర ఆర్థిక శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, రాబడులు, ఖర్చులపై సమీక్షించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల ఖర్చు, విడుదలపై సీఎం క్యాంప్ కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక శాఖ అధికారులతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేశారు. పింఛన్లతో సహా సంక్షేమ కార్యక్రమాలకు ప్రతినెలా వెచ్చిస్తున్న ఖర్చుతో పాటు....రానున్న రోజుల్లో వివిధ పథకాల అమలు, అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన నిధులపై చర్చించారు. ఆయా కార్యక్రమాల అమలుకు అవసరమైన నిధుల లభ్యతపై చర్చించారు. నాబార్డు నుంచి నిధులు సమీకరించి పంచాయతీ రాజ్ శాఖపై ఎక్కువ ఖర్చు చేయాలని సీఎం ఈ సందర్భంగా సూచించారు. కేంద్రం వివిధ కార్యక్రమాల కింది ఇచ్చే నిధులను మూలధన వ్యయానికి ఖర్చు చేయాలని సీఎం అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు...సంపద సృష్టికి, రెవెన్యూ జనరేషన్‌కు కారణం అయ్యే మూలధన వ్యయం మరింత పెంచాలని..ఈ తరహా ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

## యోగా చేసి మోడీ తృప్తి పడితే సరిపోతుందా ?

మొదటిపేజీ తరువాయి

అందరు మోడీ జపం చేస్తున్నారు. మోడీ కి యోగా మీద ఉన్న ఆంధ్రా రాష్ట్ర ప్రజల మీద లేదు.ఆంధ్ర రాష్ట్రంలో యోగా చేస్తే తృప్తి గా ఉందంట. ఎవరు మిమ్మ ల్ని యోగా చేయమని చెప్పారు మోడీ గారు ?.మీరు యోగా చేసి తృప్తిగా ఉంటే సరిపోతుందా ?. యోగా చేసి తృప్తి పడి ఒక్క హామీ అయినా ఇచ్చారా .తృప్తి పడి ఒక్క ప్రకటన అయినా చేశారా ? .మీరు ఇచ్చిన హామీల మీద ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తృప్తిగా లేరు.ప్రత్యేక హోదా అని మోసం చేశారు.ఢిల్లీని మించిన రాజధాని కడతాం అన్నారు.ఇప్పుడు నిధులు కాదు అప్పులు ఇస్తున్నారు. పోలవరం ఎత్తు తగ్గించి మోసం చేశారు.రాష్ట్ర బిడ్డలకు ఉద్యోగాలు లేవు.బీజేపీ మోసాల మీద బాబు,పవన్,జగన్ కనీసం స్పందన లేదు.బీజేపీ కి ఊడిగం చేస్తున్నారు. బాబు ,పవన్ కూటమి కట్టి మోసం చేసిన బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు.జగన్ పెట్టుకున్నది అక్రమ పొత్తు.ప్రజా సమస్యల మీద మాట్లాడే హక్కు జగన్ కి లేదు. 5 ఏళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించాడు. రైతులను నట్టేట ముం చా రు. రైతులు చనిపోతున్నా పట్టించుకోలేదు.YSR పనులు ప్రారంభించిన జలయజ్ఞం ముట్టుకోలేదు.6 నెలల్లో మొత్తం ప్రాజెక్ట్ లు పూర్తి అని ఒక్క దాన్ని పూర్తి చేయలేదు.5 ఏళ్లలో ప్రజల ఇబ్బందులు కనుక్కోలేదు. ప్రజల ముందుకు రాలేదు. కనీసం కార్యకర్తలకు కూడా అందుబాటులో లేదు. ఇప్పుడు 2.0 అని మొహం చూపిస్తాడట.ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తాడా. జగన్ కి ప్రజా సమస్యలు కాదు..కావలసినవి బలప్రదర్శనలా.అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు.ఈయన చేసిన బలప్రదర్శన లకు 3 ముగ్గురు బలి.ఈయన ప్రదర్శనలకు నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్ళు ఒప్పుకుంటారా.వివేకా బాబాయి నీ హత్య చేయించి సునీత మీదే దోషారు.ఇప్పుడు సింగయ్య ను చంపి AI అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్ళకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా ?.- వివేకా హత్య కేసులో CBI అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్ళతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని చెప్పింది. అయినా మేము చంపలేదు..మాకు తెలియలేదు అని మాట మార్చలేదా ? ఇది అంతే.."నని షర్మిళ దుయ్యబట్టారు.

## డ్రగ్స్ వైపు చూస్తే వెన్ను విరుస్తాం: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

ఎంచుకోవచ్చుని, కొవిడ్ లాంటి వైరస్‌లను లేదా డ్రగ్స్‌ను కూడా ప్రయోగించవచ్చని అభిప్రాయపడ్డారు. మాదకద్రవ్యాలు రవాణా చేసే వారు తెలంగాణ సరిహద్దుల్లోకి అడుగుపెట్టాలంటేనే వణికిపోయేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు, పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఒకప్పుడు యుద్ధాలు, సైనికులు అనగానే పంజాబ్ రాష్ట్రం గుర్తుకు వచ్చేదని, అలాంటి పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారి కోరల్లో చిక్కుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. యువతను సరైన మార్గంలో నడిపించి, అభివృద్ధి పథంలోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే కొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశానికి ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు రాకపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.డ్రగ్స్ నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, పౌరులు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సబ్జెక్టు టీచర్లు, పీఈటీలతో పాటు 'బిహేవియర్ అబ్జర్వర్స్'ను కూడా నియమించుకోవాలని యాజమాన్యాలకు సూచించారు. చాక్లెట్లు, ఐస్‌క్రీమ్‌ల రూపంలో కూడా గంజాయి, డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని, ఇలాంటి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో డ్రగ్స్ దొరికితే సంబంధిత యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అన్నారు.గంజాయి సాగు, సరఫరా, విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ 'ఈగల్' బృందం నిరంతరం నిఘా పెడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండ పాల్గొనడంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ''ఎంత బిజీగా ఉన్నప్పటికీ, యువతకు మంచి సందేశం ఇవ్వాలనే తపనతో, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలనే ఆకాంక్షతో వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు'' అని అన్నారు.

## డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపిస్తున్నాం:డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

ఎంతోకాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకమని పవన్ వెల్లడించారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపి స్తున్నామని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే కేవలం ఒకపదం కాదనీ.. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ పవర్ అని చెప్పుకొచ్చారు. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వంతోనే అభివృద్ధి.. అని.. డబుల్ పవర్ ఉంటేనే ప్రాజెక్టులు అవలీలగా పూర్తవుతాయన్నారు. ఇక్కడ శక్తివంతమైన సర్కార్ ఉన్నా, కేంద్రంలోనూ అలాగే ఉంటే.. మరింత బలంగా పని చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఏపీ లో డబుల్ ఇంజిన్ పవర్ కనిపిస్తోందంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాజమండ్రిలో కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.



రాష్ట్ర అభివృద్ధిలో పర్యాటక రంగం చా లా కీలకమని, ఈ రంగంలో యువతకు ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 4 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. శక్తివంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగవంతమవుతుందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. రూ.430 కోట్లతో ఈ రోజు రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నామని, త్వరలోనే రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. అలాగే గోదావరి, కృష్ణా, వంశ ధార వంటి నదీ తీరాలు ఉన్నాయి. మిగతా దేశాల్లో అయితే హోటళ్లు, రెస్టారెంట్లు వంటివి పెట్టి అభివృద్ధి చేస్తారు. మన దేశంలో మాత్రం నదులు మన జీవన విధానం, సంస్కృతిలో భాగం. అందుకే అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవును ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.ఘాట్ లో ఉన్న ఆలయాల విశిష్టత తెలియజేసేలా ఏర్పాట్లు చేయడంతో పాటు గోదావరి హారతి ఇచ్చేలా తీర్చిదిద్దుతామన్నారు.

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి : కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్

కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో పర్యటక అభివృద్ధి ఎంతో వేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ.94.44 కోట్లతో రాజమహేంద్రవరం, కడియం, నిడదవోలు పరిసర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 127 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన హేవ్ లాక్ వంతెనను ఆదునీకరించడమే కాకుండా దానిని పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

## డ్రగ్స్ పై యుద్ధం... ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూ పోతాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

రాయలసీమలో ఫ్యాక్షనిజాన్ని అణచివేసింది తెలుగుదేశం పార్టీయే. మతసామరస్యాన్ని కాపాడతాం, విద్వేషాలు రెచ్చగొట్టేవారిని ఉపేక్షించం. గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచిన వారికి తగిన గుణపాఠం చెబుతాం" అని సీఎం ఉద్ఘాటించారు.గంజాయి నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యతే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా కలిసిరావాలని కోరారు. "ప్రజలను మెప్పించి ఓట్లు వేయించుకోవాలి కానీ, తప్పుడు పనులతో రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే కుదరదు. 2021లో దేశవ్యాప్తంగా పండిన మొత్తం గంజాయిలో 50 శాతం ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచే ఉత్పత్తి కావడం, దానికి విశాఖపట్నం కేంద్రంగా మారడం తీవ్ర ఆవేదన కలిగించింది" అని ఆయన అన్నారు.

గంజాయికి బానిసలవడం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల మెడికల్ షాపుల్లో కూడా మత్తుపదార్థాలు అమ్ముతున్నారన్న సమాచారం ఉందని తెలిపారు. "గంజాయిపై రాష్ట్రవ్యాప్తంగా 'ఈగల్' పేరుతో డేగ కన్ను వేసి ఉంచుతాం. ఇప్పటికైనా మారకపోతే అలాంటి వారు రాష్ట్రంలో ఉండేందుకే అనర్హులు. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే, అదే వారికి చివరి రోజు అవుతుంది" అని తీవ్రంగా హెచ్చరించారు.మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నార్కోటిక్స్ సెల్స్ ఏర్పాటు చేశాం. పాఠశాలల్లో ఈగల్ క్లబ్‌లు నెలకొల్పాం. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే '1972' నంబర్‌కు మెసేజ్ పంపితే తక్షణమే రక్షణ చర్యలు తీసుకుంటాం. మద్యం ద్వారా వచ్చే ఆదాయంలో 2 శాతాన్ని డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలకు కేటాయిస్తాం. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో 56 డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సినీనటులు కూడా ముందుకు రావాలని, ప్రజా చైతన్యం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## యోగాంధ్ర విజయోత్సవ సభ -యోగ గురువులకు ఆర్ట్ అఫ్ లివింగ్ సత్కారం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



అంతర్జాతీయ యోగ దినోత్సవం లో గిన్నీస్ రికార్డు సాదించటానికి కీలక పాత్ర పోషించిన యోగ గురువులకు ఆర్ట్ అఫ్ లివింగ్ అపెక్స్ సభ్యులు డా యార్లగడ్డ గీతాశ్రీకాంత్ ,పోలా భాస్కర్ , బిజెపి ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మాధవ్ ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు .పోలా భాస్కర్ ఐ ఏ స్ మాట్లాడుతూ యోగాంధ్ర లో కీలకపాత్ర పోషించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేశ్ లను ప్రధాని మోడీ ప్రత్యేకంగా ప్రశంసించటం మనకు గర్వకారణం అన్నారు .యోగాంధ్ర ఊహించని విధంగా జరిగింది. ఇప్పటివరకూ నేను ఎన్నో కార్యక్రమాలు చూశాను. కానీ యోగాంధ్రలా క్రమశిక్షణతో సాగిన అతిపెద్ద కార్యక్రమాన్ని చూడలేదు అని మాధవ్ అన్నారు .చంద్రబాబునాయుడు మరియు విశాఖ జిల్లా యంత్రాంగం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమం చేయడం అభినందనీయం. నెలరోజుల పాటు ఓ కార్యక్రమాన్ని వినూత్నంగా, విజయవంతంగా కొనసాగిస్తూ రావడం మరచిపోలేని అంశం. 30 రోజులపాటు సమాజంలోని అన్ని వర్గాలవారినీ , యోగ అస్సోసియేషన్స్ ని , వివిధ డిపార్ట్మెంట్స్ ని కలుపుకొంటూ యోగాంధ్రను విజయవంతం చెయ్యటం చరితాత్మిక ఘట్టం అని ఆర్ట్ అఫ్ లివింగ్ ఆంధ్రప్రదేశ్ అపెక్స్ మెంబెర్ డా యార్లగడ్డ గీతాశ్రీకాంత్ అన్నారు . శ్రీ శ్రీ యోగ స్టేట్ కోఆర్డినేటర్ రాణి శివమ్ మాట్లాడుతూ ఆర్ట్ అఫ్ లివింగ్ నుండి వంద మంది యోగ టీచర్లు మరియు రెండు వందల మంది వాలంటీర్స్ యోగ డే కోసం పనిచేశారని తెలిపారు జిల్లా కలెక్టర్ సహకారం తో భవిష్యత్తు లో ప్రతివార్డ్ లో యోగ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .

సీనియర్ టీచర్ తుమరాడ అరుణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రెండు గిన్నిస్ రికార్డులతోపాటు పలు రికార్డులు రావడం సంతోషంగా ఉందన్నారు .గత 11 ఏళ్లలో అనేకచోట్ల యోగా డే కార్యక్రమాలకు హాజరైనా విశాఖలో వచ్చిన అనుభూతి ఎక్కడా రాలేదు" అని యోగాచార్య శంకర్నారాయణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాధా కృష్ణ, భావిక , ఐశ్వర్య ,అనిల్ , రమేష్ , కిరణ్ , శారదవల్లి , వాణిప్రియ , ఆర్ట్ అఫ్ లివింగ్ సభ్యులు పాల్గొన్నారు .

## హ్యాట్సాఫ్ గాజువాక హార్బర్ పోలీస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఎద్ద గంట్యాడ మండలం ఆటోనగర్ శ్రీ కృష్ణ ఇంజ నీరింగ్ యార్డ్ లో జరిగిన హత్య కేసును చేదించిన న్యూ పోర్ట్ పోలీసులు రాడ్ బెండింగ్/ డీ కాయిలింగ్ పని చేసి వ్యక్తి జగదల్ పూర్ బిలోరి గ్రామము,పార్వ పీ ఎస్ కి చెందిన మహదేవ్ దగిల్ వయస్సు 28 సం.లు తన అక్కలని,అమ్మని గురించి నానా బూతులు తిట్టినాడని,తర్వాత పడు కున్న మహదేవ్ ని కాలితో తన్నినాడని,తన వీపుపై ఇష్టం వచ్చినట్లు కొట్టినాడు అన్ని మహదేవ్ మీద కోపం తో అతన్ని చంపియాలని ఉద్దేశ్యంతో ఆ రూమ్ లో ప్రక్కనే ఉన్న చపాతీ కర్లతో మహదేవ్ నెత్తి మీద బలంగా కొట్టినాడు చపాతీ కర్త విరిగి పోవడంతో ఆ పక్కనే ఉన్న లావుపాటి చెక్క కర్తతో మహాదేసి మెడ పై రెండు సార్లు బలంగా కొట్టినాడు, వెంటనే తను కొట్టిన దెబ్బలకి మహాదేవ్ అక్కడే క్రింద కూర్చొని ఒక ప్రక్కకి వాలి పోయినాడు ఆ తర్వాత మహాదేవ్ కాళ్ళు పట్టుకుని రూమ్ నుండి కొంత దూరం ఇడ్చుకుంటూ వెళ్లి అక్కడకి దగ్గరలో గల పొదల మొక్కల వరకు తీసుకొని వెళ్లి అక్కడ వదిలి రూమ్ కి వచ్చి తన బ్యాగ్ తీసుకొని గేటు ద్వారా శ్రీ కృష్ణ యార్డ్ నుండి పరా రయ్యాడు ముద్దాయిని 25.04.25 న సాయంత్రం 6.గంటలకు పెదగంట్యాడ ఆటోనగర్, వెంకన్నపాలెం ఇంక్షన్ వద్ద అరెస్ట్ చేశారు.

## ఆర్ టీవీ వీడియో జర్నలిస్ట్ శివ కు విశాఖ జిల్లా జాప్ ఆర్ధిక భరోసా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖలోని గతంలో పలు సాటిలైట్ ఛానల్స్ లో పనిచేసి ప్రస్తుతం ఆర్ టీవీ ఛానల్లో కెమెరామన్ గా పనిచేస్తున్న శివ ఇటీవల అనారోగ్యం పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఎం. కీర్తన్ వెంటనే ఆసుపత్రికి వెళ్లి శివను పరామర్శించి, 5 వేల రూపాయలు ఆర్ధిక సాయం అందజేశారు. కీర్తన్ తో పాటు పలువురు సిటీ లో పలు పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు.. జాప్ కార్యవర్గ సభ్యులు శివను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలు, ప్రస్తుతము జరగనున్న జడ్పిటిసి ఎన్నికలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని గురువారం రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు కలిశారు. వారు ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలను పూస గుచ్చినట్లు వారికి వివరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతము జరగనున్న జెడ్పిటిసి ఎన్నికల విషయమై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని, వారు అదులకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల సీనియర్ నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, రాజంపేట బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎంవి రమణ, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ నాయుడు, పత్తి సుబ్బరాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బి రామదాసు, లక్ష్మీరెడ్డి నామాల వెంకటయ్య జి మౌలాలి కొత్తపల్లి ఆంజనేయులు, డాక్టర్ కృష్ణ, సురేష్, రాజు, జై సింహ రెడ్డి, మల్లేశ్వరి యాదవ్, రాజారెడ్డి, రోశయ్య, ఆలూరు వెంకటసుబ్బయ్య, ఆలూరు నరసింహులు, ప్రతాపరెడ్డి, నరేష్, రమణ, వార్డ్ నెంబర్ రమణ, అనంతయ్య, సురేష్ కుమార్, రాజు, కత్తి ఐవరయ్య, రామ సుబ్బారెడ్డి, మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య, కొండమాచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదు శ్రీనివాసులు, కామరాజు,గిరీష్ కుమార్, లక్ష్మీరెడ్డి వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## కర్ణాటకలో వ్యక్తి హత్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆంధ్రా – కర్ణాటక సరిహద్దు కుడుమలకుంటలో ఓ బార్ అండ్ రెస్టారెంట్ వద్ద ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి పట్ట పగలే హత్యకు గురయ్యారు. ఆ వ్యక్తి ని గుర్తు తెలియని వ్యక్తులు మద్యం బాటిళ్ల తో పొడిచి చంపినట్లు తెలుస్తోంది. కాగా హతుడు హిందూపురం రూరల్ మండలం తూముకుంటకు చెందిన రవిగా కర్ణాటక పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కర్ణాటక గౌరిబిదనూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే హత్యకు గల కారణాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం :సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం 64వ డివిజన్ పరిధి కండ్రికలోని స్థానిక డివిజన్ టిడిపి కార్యాలయం వద్ద డివిజన్ టిడిపి అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్, ఒమేగా అను హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం మొత్తం ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ గా మార్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 140 రకాల వైద్యాలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వంతోపాటు ప్రైవేటు హాస్పిటల్స్ కూడా ముందుకు వచ్చి పేదవారికి ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని, అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒమేగా ఒమేగా అను ఆస్పటల్, డివిజన్ అధ్యక్షుడు రవికుమార్ పేదలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం అభినందనీయమని కొనియాడారు. ఇటువంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. వైద్యులు అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గం కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, స్థానిక డివిజన్ అధ్యక్షుడు కాకొల్లు రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్కే బాబు, నాయకులు రమణ, కన్నా , స్వీట్ రమణ,అప్పలనాయుడు, అడపా సాయి, రాజేష్, టీ భవాని, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను కనబరిస్తేనే గుర్తింపు

### తయారు చేసే ప్రతి వస్తువు చూపర్లను ఆకట్టుకోవాలి. ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మున్సిపల్ కమిషనర్ రాజు.

ప్రజాభూమి, రామచంద్రపురం .



శిక్షణ కాలంలో మీ యొక్క ప్రతిభను కనబరిస్తే గుర్తింపు అనేది దానంతట అదే వస్తుందని రామ చంద్రపురం మున్సిపల్ కమిషనర్ కె.విఆర్ రాజు అన్నారు. ఈ మేరకు రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయంలో గత కొద్దికాలం గా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి , అటెండెన్స్ రికార్డ్స్ పరిశీలించారు. కొంతసేపు శిక్షణాకారులతో ముచ్చటించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ శిక్షణ పొందిన వారంతా



మీరు తయారు చేసే ప్రతి వస్తవనీ కొన్ని లక్షల ఖరీదైన మిసన్లు మీద తయారంచేసేరం అనేటువంటి భావన చూసేవారికి కలగాలని , ముఖ్యంగా రెడీమేడ్ వస్తువుల్ని పోలి ఉండేవిదంగా చూపరులను ఆకట్టుకోవాలన్నారు. మీకు ఎవరైనా మెటీరియల్ ఇస్తే దాన్ని మంచి డిజైన్లతో తీర్చిదిద్దేందుకు ప్రయత్నించాలన్నారు. అలాగే తక్కువ పెట్టుబడితో తయారుచేసినప్పటికీ ఎక్కువ పెట్టుపడితో తయారు చేసినట్లుగా చూపరులకు కనిపించే విధంగా ప్రతి వస్తువుని తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కేంద్రాలు కూడా ప్రభుత్వం చేపట్టే ఆలోచనలో ఉందని కమిషనర్ పేర్కొన్నారు.ఆవిదానాన్ని ఇక్కడ శిక్షణాకాలంలో నేర్చుకుని ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని మున్సిపల్ కమిషనర్ రాజు కుట్టు శిక్షణాదారులకు సూచించారు. ఇక్కడ సెంటర్లో ఉదయం ,సాయంత్రం రెండు విడతలుగా సుమారు 85 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నట్లు ట్రైనర్ లీలా స్వర్ణలత తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఆఫీసర్ బి.శ్రీనివాస్,ట్రైనర్లు కే.లీలా స్వర్ణలత , రమాదేవి,ఆపరేటర్ తోట అనిత,తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్య రహిర సమాజ స్తాపనకు అన్ని వర్గాలప్రజలు భాగస్వాములు అవ్వాలి

### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు .అంతర్జాతీయ మాదకద్రవ్యాలఅక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం అమలాపురం లో విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారుడ్రగ్ రహిత ఆంధ్ర ప్రదేశ్ మన లక్ష్యం అనే నినాదంతో "మాదకద్ర వ్యాలకు దూరంగా ఉండి ప్రాణాలను కాపాడుకుం దాం "అనే ఇతివృత్తంతో సత్తె మ్మ తల్లి గుడి ఎత్తు రోడ్డు నుండి పేరూరు జంక్షన్ వరకు విద్యార్థిని విద్యార్థులతో మాదక ద్రవ్యాల పై అవ గాహన కల్పించారు. మాదక ద్రవ్య రహిత సమాజాన్ని సాధించేందుకు అన్ని వర్గాల ప్రజలను భాగ స్వాములను చేస్తూ అవగాహనను పెంపొం దించాలని పిలుపునిచ్చారు.మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును ఛిద్రమయ్యేలా చేస్తున్నా యని, అభం శుభం తెలియని విద్యార్థులు చిన్న వయస్సులోనే డ్రగ్సుకు బానిసలవుతు న్నారన్నారు. ప్రమాదకర వ్యసనాలపై యువత అవగాహన కలిగి ఉండా లని సూచించారు. సమాజంలో మాదక ద్రవ్యాల ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవ హరించి, డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించ డంలో భాగస్వా ములు కావాలన్నారు యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్య ను అభ్యసించాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసు కోరాదన్నారు విద్యాసంస్థలు ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ వాడకం, విక్రయిస్తున్నట్లు సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచు తామ న్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడటం సమాజానికి చాలా నష్టం కలిగిస్తుందన్నారు. నిత్యం ఏదో ఒక చోట పెద్దయెత్తు న మత్తుపదార్థాలు పట్టు బడటం పరిపాటిగా మారిందనీ. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాల జాడ్యం ప్రస్తుతం గ్రామీణ ప్రాం తాలకూ పాకిందన్నారు స్థానిక డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లా డుతూ కొంత మంది మత్తు పదార్థాలు లేనిదే తమ దైనందిన చర్యలు చేయలేక పోతున్నార న్నారు. ప్రస్తుతం పాన్ షాపు లు, కిరాణా దుకాణాల్లోనూ మాదకద్ర వ్యాలు యథేచ్ఛగా అమ్మే దుస్థితి నెలకొంద న్నారు. గంజా యిలో ఉండే రసాయనం వ్యక్తులను దానికి బానిస లుగా మారుస్తుందనీ అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి శ్రద్ధ ఏకాగ్రత జ్ఞాపకశ క్తిని దెబ్బతీసి చురుకుదనం సన్నగి ల్లుతుందన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమా దాలు సంభవిస్తాయన్నారు మత్తుపదార్థాల మహా విధ్వంసాన్ని నిరోదిం చాలంటే తయారీ దారులు, రవాణా చేస్తున్న వారికి కఠిన శిక్షలు పడేలాచూడాల న్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల వల్ల తలెత్తే నష్టాలపై సామాజిక, ప్రసార మాధ్యమాలు, విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు మత్తు పదార్థాలకు బానిసలైన వారిని మానసిక వైద్యుల వద్దకు తీసుకుని వెళ్లి నిపుణులైన వైద్యులు సరైన చికిత్స అందిస్తే ఆ జాడ్యం నుంచి బయట పడే అవకాశం ఉంద న్నారు. పొగాకు ఉత్పత్తు ల్ని మానడానికి, ఆల్క హాల్ ఇతర మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడటానికి ఆధు నాతన చికిత్సలు అందు బాటులోకి వచ్చాయన్నా రు.యువత మాదకద్ర వ్యాలకు బానిసైతే నైతిక విలువలు దిగజారిపోవ డం ఖాయమని తద్వారా ఆయా కుటుంబాలు రో డ్డునపడే పరిస్థితి వస్తుం దన్నారు.. ఈ కార్యక్ర మంలో డీఈవో షేక్ సలీం భాష డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, ఐసిడి ఎస్ పిడి శాంతి కుమారి, వికాసా జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. శాంతి ఆర్థిక భద్రతకు డ్రగ్స్ అవరోధం.

### మాదకద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం. యువత అప్రమత్తంగా ఉండాలి మంత్రి సుభాష్.



ప్రజాభూమి,రామచంద్రపురం.

మాదకద్రవ్యాలు లేని సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా రామచంద్రపురంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీను మంత్రి సుభాష్ జెండా ఊపి ప్రారంభించారు.తొలుత విద్యార్థులు,యువతతో డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను చిన్నాభిన్నం చేసే మాదకద్రవ్యాలు పట్ల విద్యార్థులు,యువత, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక మంత్రుల కమిటీ నిత్యం పర్యవేక్షణ చేస్తుందని, డ్రోన్లు జిపిఎస్ ట్రాకింగ్, బ్లాక్ చైన్ టెక్నాలజీ ఆధారిత సీసీ టీవీలు, సాంకేతిక పరిజ్ఞానంతో గంజాయి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేసి వారికి అవగాహన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన చర్యల వల్ల గంజాయి సాగు 1100 ఎకరాల నుండి 100 ఎకరాలకు చేరుకుందన్నారు. గంజాయి సాగు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు కృషి



చేస్తామన్నారు. యువతలో డ్రగ్స్ వినియోగం, లిక్కర్ వినియోగం వంటివి ఎక్కువయ్యాని యువత బంగారు భవిష్యత్తుకు ఆటంకం కలిగించే ఇలాంటి వ్యసనాలు పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాలు తీసుకోవడం, మద్యపానం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు కష్టాలు పాలవుతున్నారు. దేశం నుంచి గంజాయి వంటి మత్తు పదార్థాలను సమూలంగా తరిమివేసినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. గత వైసిపి పాలనలో గంజాయి సాగు విచ్చలవిడిగా సాగిందని ధ్వజమెత్తారు. గంజాయికు బానిసగా మారి పోలీసులపై తిరగబడే వారికి పరామర్శలు, పలకరింపులు పేరిట ప్రోత్సాహం కలిగించే చర్యలను వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి ఇకనైనా మానుకోవాలని ఆక్షేపించారు. అనంతరం ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ కి చేరుకొని అక్కడ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్ఐ లు నాగేశ్వరరావు, లక్ష్మణ్, భుజంగరావు, ఎక్సైజ్ సీఐ, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.



# కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం

## 98 రోజులుకు గాను రూ: 20,36,795/-లు.

భీమవరం ప్రజాభూమి



స్వయంభూః కాళ్ళకూరు శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం నందు గురువారం గ్రామస్తులు, భక్తులు, మహిళా మండలి సభ్యులు దేవదాయ ధర్మాదాయ శాఖ భీమవరం తనిఖీదారు వర్ధినీడి. వెంకటేశ్వరరావు, ఆకివీడు సమూహ దేవాలయాల కార్యనిర్వహణ అధికారిఅల్లూరి.సత్యనారాయణ రాజు సమక్షమున హుండి తెరిచి లెక్కించగా 98 రోజులుకు గాను రూ: 20,36,795/-లు ఆదాయం వచ్చినట్లు కార్యనిర్వహణ అధికారి ఎం. అరుణ్ కుమార్. తెలిపారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరులోని జిల్లాపరిషత్ ఆవరణలో జెడ్పి నిధులు రూ. 55 లక్షలతో డ్రైయిన్, తారురోడ్డు నిర్మాణాలకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు.తొలుత జిల్లా పరిషత్ ఆవరణలోగల జాతీయ నాయకుల విగ్రహాలకు రూ. 5 లక్షలతో ఏర్పాటుచేసిన లాడర్స్ ను ఆయన ప్రారంభించారు. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. ఎన్.టి.ఆర్. విగ్రహానికి ఏర్పాటు చేసిన లాడర్ ను కూడా ప్రారంభించి ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, జ్యోతిరావ్ పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగజ్జీవన్ రామ్, మధర్ థెరీస్సా, ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు జాతీయ నాయకుల విగ్రహాల వద్దకు వెళ్లి సత్కరించుకునేందుకు రెయిలింగ్ తో కూడిన మెట్లను ఏర్పాటుచేయడం అభినందనీయమని మంత్రి పార్ధసారధి అన్నారు.కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఆప్కాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గన్ని వీరాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, జెడ్పి సిఇఓ ఎం. శ్రీహరి, ఎస్సీఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, పలువురు జెడ్పిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు ర్యాలీ నిర్వహణ

ప్రజా భూమి, జంగారెడ్డిగూడెం



ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీనివాసపురం నందు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాఠశాల యందు విద్యార్థులకు చిత్రలేఖనం నిర్వహించి విద్యార్థుకు బహుమతులు ఇవ్వడం జరిగింది.గ్రామంలో ర్యాలీ ప్రదర్శించి ప్రజలందరికీ అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ సి హెచ్ జ్యోతి బాబు ఉపాధ్యాయులు, విద్యార్థులు,సచివాలయం సిబ్బంది పాల్గొని ఉన్నారు. జ్యోతి బాబు మాట్లాడుతూ నేటి యువత మత్తుపదార్థాలకు లోనై, తమ శక్తి యుక్తులన్నియు నిర్వీర్యం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులను గౌరవించడం లేదు, చదువును నిర్లక్ష్యం చేస్తున్నారు, భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు, ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారు. కాబట్టి నేటి యువత అనగా విద్యార్థులు బాల్యం నుండే వీటికి దూరంగా ఉండడానికి ప్రయత్నం చేస్తే, మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని మంచి సమాజం ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గమ్మాఫౌండేషన్ గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చింతూరు, వీఆర్ పురం మండలాలలోని గిరిజన గ్రామాల్లోనీ కుటుంబాలకు రంపచోడవరం నియోజకవర్గ గమ్మ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వారు గురువారం నిత్యావస సరుకులను పంపిణీ చేశారు. గమ్మ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సీఈఓ దుర్గాప్రసాద్ సూచనల మేరకు మండలంలోని అడవి వెంకన్నగూడెం, రామవరం గ్రామాల్లో 40 కుటుంబాలకు, చింతూరు మండలంలోని ఎర్రంపేటలో 10 కుటుంబాలకు, ఏకవారిగూడెంలో 10 కుటుంబాలకు నిత్యావసర సరుకులను వారు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సొందె సునీల్ కుమార్,సర్పం గమ్మా, సర్పంచ్ కారం. బుచ్చమ్మ, ఎక్స సర్పంచ్, కుంజా. నాగిరెడ్డి, ఎం సి ఓ. ముత్తయ్య, సర్పంచ్ దారయ్య, సాయిబాబా, ఎంపీటీసీ రాజ్ కుమార్, గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ వి సి ఓ లు ఎం. గంగమ్మ, ఎం.రాజు, వి. రజిని, యూ రజిని, పి. బాలు, పి. శేఖర్, పి. గంగరాజు, ఎం సి ఓ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు గ్రామాల్లోనీ సమస్యలు పరిష్కరించాలని పీఓ కు వినతిపత్రం.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

తెలుగు దేశం పార్టీ మండల కమిటీ సభ్యులు గురువారం ఉదయం చింతూరు ఐటిడిఎ పీఓ అపూర్వ భారత్ ను కలిసి వి ఆర్ పురం మండలంలోనీ వరద బాధితులకు సంబంధించిన సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆచంట శ్రీనివాసరావు, బురక కన్నా రావు మాట్లాడుతూ వరద పునరవాస కేంద్రాలలో తక్షణమే నీటి ఎద్దడి లేకుండా చేతి పంపులు నిర్మించాలని అన్నారు. రామవరం -1, అడవివెంకన్న గూడెం -1, చింతారేగుపల్లి గుట్ట లో -1, నూతి గూడెం -1, జీడి గుప్ప ప్లైడ్ షెల్టర్ వద్ద -1, అలాగే టార్బన్లు , పునరవాస కేంద్రాలలో బుష్ క్లియరెన్స్ చేయాలి, హస్పటల్లో జనరేటర్ ఏర్పాటు చేయాలనీ, రేఖపల్లి వాటర్ ప్లాంట్ లో ఒక జనరేటర్ ఏర్పాటు చేయాలనీ, హాస్పటల్లో విష సర్పాలకు సంబంధించిన ఇంజక్షన్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలనీ, గిరిజనులతో పాటు, గిరిజనేతరులకు కూడా వారు కోరుకున్న ప్రాంతాల్లో పునరవాస కాలనీకి సంబంధించిన భూమి చూపించాలని పీఓ కోరినట్లు వారు తెలిపారు. పునరావాస కేంద్రాల వద్దకు జులై మొదటి వారంలో వస్తాను అని పీఓ తెలిపారని అన్నారు. ఈకార్యక్రమంలో చింతూరు మండల అధ్యక్షులు ఈళ్ల చిన్నారెడ్డి, నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకాయ సూర్య ప్రకాష్ రావు, శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.



# త్వరగా వేలం ప్రక్రియ ప్రారంభించి పొగాకు రైతులకు న్యాయం చేయండి.

## టొబాకో బోర్డు పాలకవర్గానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.

## టొబాకో బోర్డు పాలకవర్గం సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గతంతో పోల్చితే రాష్ట్రంలో ప్రత్యేకించి దక్షిణాది ప్రాంతంలో ఈ సీజన్లో సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని, మరోవైపు రాష్ట్రంలో పొగాకు మార్కెట్‌కు దిక్సూచిగా ఉండే కర్ణాటకలో ధరలు బాగున్నా మార్కెట్ మందకొడిగా సాగుతోందని, దాదాపు 40 శాతం వరకు పొగాకు రైతుల వద్దనే ఉన్నందున త్వరగా వేలం నిర్వహించాలనే రైతుల విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోవాలని ఏలూరు ఎంపీ, టొబాకో బోర్డు సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు. గుంటూరు ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన టొబాకో బోర్డు పాలకవర్గం సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వర్చువల్ పద్ధతిలో పాల్గొన్నారు. జూలై తొలి వారంలో వేలం కేంద్రాలు ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని ఎంపీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు. పొగాకు రైతులు సాగు చేసిన పంట చివరి ఆకు వరకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీ అధికారులకు సూచించారు. బోర్డు నిబంధనలు సడలించి వర్జీనియా పొగాకు పంట సాగు రిజిస్ట్రేషన్, బ్యారన్ లైసెన్సుల గడువును ఏడాది నుంచి మూడేళ్లకు పొడిగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని ఎంపీ సమావేశంలో ప్రస్తావించారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పొగాకు రైతులకు ఊరటకలిగిందని, 2025-26 పంట సీజన్ నుంచే ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిందని ఎంపీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఒడిశాల్లోని 83,500 మంది రైతులకు ప్రయోజనం చేకూరు తుందని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. సమావేశంలో బోర్డు చైర్మన్ సిహెచ్ యశ్వంత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ, ఎల్.ఆర్.ఎస్., డైరెక్టర్ (వేలం) శ్రీనివాసులు, మేనేజర్ (వేలం), కార్యదర్శి డి. వేణుగోపాల్, మేనేజర్ (జి.డబ్ల్యు.ఎఫ్.), మేనేజర్ (ఎంకేటీజీ మరియు ఎగుమతులు) మరియు మేనేజర్ (ట్రేడింగ్ వింగ్) బి.మారన్న, ప్రొడక్షన్ మేనేజర్ కేవీ రామాంజనేయులు, విస్తరణ మేనేజర్ జి.దామోదర్, మేనేజర్ (ఫైనాన్స్ మరియు అకౌంట్స్) ఎం.రత్నబాయమ్మ, ప్రాంతీయ మేనేజర్ ఎం. లక్ష్మణ రావు, రీజినల్ మేనేజర్ ( రాజమహేంద్రవరం) జి.ఎల్.కె.ప్రసాద్, రీజినల్ మేనేజర్ (మైసూరు మరియు పెరియపట్నం) హెచ్.కె. గోపాల్, బోర్డు సభ్యులు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి రెండుకళ్ళు: జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

## మంజూరైన పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





ఉభయ జిల్లాలు అధికారులు కలిసికట్టుగా పనిచేసి ఏలూరు జిల్లాను అగ్రగామిగా నిలపాలని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఛాంబరులో గురువారం జిల్లా పరిషత్తు సిఇవో, ఉభయ గోదావరి జిల్లాల అధికారులు, జిల్లా జడ్పీటిసి సభ్యులతో ఉభయజిల్లాల జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన 1 నుండి 7 వ స్థాయిసంఘ సమావేశాలు ఉభయజిల్లాలో మండలాల వారీగా మంజూరైన పనులు, ప్రగతి,పెండింగు పనులు,ఉన్న సమస్యలుపై సుదీర్ఘంగా సమీక్షించారు.గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలు, ఈ రోజు సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా చూసి, ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చుచున్నారని అన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించుటకు అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలులో అధికారులు పాత్ర కీలకమైనదని అన్నారు. జిల్లాలో మంజూరైన పనులు వేగంగా జరుగుచున్నాయని, కొన్ని పనులు పెండింగ్లో ఉన్నవి మొదలు పెట్టాలని ఆదేశాలు జారీ చేశామని, నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లా పరిషత్తు సమావే శాలకు జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, హాజరు కాకపోతే పనులు ముందుకు సాగవని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని,అప్పుడే పనులు నాణ్యతతో పూర్తి అయ్యి వాడుకలోకి తెస్తే ప్రజలు సంతోషపడతారని అన్నారు. అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు, ముఖ్యమైన కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలని, శిలాఫలకాల పై ప్రోటోకాల్ ప్రకారం పేర్లు ఉండాలని అన్నారు. ప్రోటోకాల్ సరిగ్గా పాటించని అధికారులను శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలలో పనులు నాణ్యత లోపిస్తే సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్లను బాధ్యులను చేసి,బిల్లులను పెండింగులో పెట్టి తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సిఇవో యం. శ్రీహరి, ఉభయ గోదావరి జిల్లాలు వివిధ శాఖల అధికారులు, జడ్పీటిసి సభ్యులు, జిల్లా పరిషత్ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణపై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.






రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క ఉత్తర్వులను పురస్కరించుకుని ఏలూరు జిల్లావ్యాప్తంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నివారణ పై అవగాహన కార్యక్రమము ను ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద గల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ,జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి ఐఏఎస్ , జిల్లా జాయింట్ కలెక్టర్, ధాత్రి రెడ్డి ఐఏఎస్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్ సంయుక్తంగా నషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమమును అన్ని స్కూళ్ల యొక్క విద్యార్థిని విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించరు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ ఇంత మంది విద్యార్థిని విద్యార్థులను ఒకే చోట చూడడం చాలా ఆనందంగా ఉందని, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి మరియు మత్తుపదార్థాలకు అలవాటు పడితే ఆ కుటుంబాలు మరియు ఆ విద్యార్థులు వారి యొక్క బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటారని కావున డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం ద్వారా మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలను గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం కొరకు ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రతి ఒక్కరూ కూడా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, తెలియ చేసినారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగేటటు వంటి అనర్థాలను గురించి అవగాహన కల్పించడం వలన విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉంటారు అనే ఉద్దేశంతో డ్రగ్స్ వలన కలిగేటటువంటి అనర్థాలను గురించి తెలియ చేస్తూ విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో డ్రగ్స్ కు బానిసలు కాకుండా వారి యొక్క బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుల కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి యొక్క ఆదేశాలపై జిల్లా పోలీసు, కలెక్టర్ అనేక రకములైనటువంటి చర్యలను తీసుకుంటున్నామని దీనిపై డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమాన్ని నిర్వహించామని, ఎవరైనా మీ చుట్టు ప్రక్కల డ్రగ్స్ అమ్మకాలు జరిపితే 1972 కి లేదా డయల్ 112 కు వాట్స్ అప్ నెంబర్ 9550351100 కి సమాచారం సమాచారం అందించిన ఎడల మత్తు పదార్థాల అమ్మకాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని, ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైతే అట్టి వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా మత్తు పదార్థాలు సేవించకుండా తగిన చర్యలు తీసుకుంటామని, ఆధునిక కాలంలో శత్రు దేశాలలో ఉన్నటువంటి దుర్మార్గులు వేరొక దేశం యొక్క యువతను నిర్వీర్యం చేసే లాగా, యువతకు డ్రగ్స్ ను సరఫరా చేస్తున్నారని అటువంటి వాటికి నేటితరం యువత దూరంగా ఉండాలని ఎవరైనా మీ చుట్టు ప్రక్కల డ్రగ్సును అమ్మిన యెడల లేదా సేవించిన వారి యొక్క వివరాలను తెలియ చేసిన పోలీసు వారు సదరు వ్యక్తి పై చర్యలు తీసుకుంటామన్నారు..ఈ కార్యక్రమం అనంతరం ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి విద్యార్థిని విద్యార్థులతో సుమారు 2000 మంది విద్యార్థిని విద్యార్థులను అందరూ కలిసి ర్యాలీని పోలీస్ పెరటి గ్రౌండ్ నుంచి అమీనాపేట గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ఫైర్ స్టేషన్ సెంటర్ నందు కొరకు ర్యాలీను నిర్వహించి ఈ ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ వలన కలిగేటటువంటి అనర్థాలను గురించి స్లోగన్స్ ఇచ్చినారు.డ్రగ్స్ వద్దు అనే కార్యక్రమాలను గురించి ప్రతిజ్ఞను విద్యార్థిని విద్యార్థులు మరియు అధికారులు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అండ్ సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పి డి శ్రావణ్ కుమార్, డిటిసి డిఎస్పి ప్రసాద్, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏఆర్ డిఎస్పి చంద్రశేఖర్, ఆర్ఐ పవన్ కుమార్ డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాష, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు , ఏలూరు త్రి టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు పోలీసు అధికారులు ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు అన్ని స్కూల్ లు కాలేజీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలు జోలికి పోవద్దు

## ఎంపీడీవో సరళ కుమారి

ప్రజాభూమి, కామవరపుకోట



యువత మాదకద్రవ్యాల జోలికి పోవద్దు మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సరళ కుమారి అన్నారు. కామవరపుకోట మండలం నందు అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ప్రజలలో అవగాహన కల్పించుచూ మండలంలోని వివిధ మండల స్థాయి అధికారులను వారి సిబ్బందితో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి మాదకద్రవ్యాలను అరికట్టడంలో అందరూ కృషి చేయాలని దీని వల్ల కలిగే చెడు ప్రభావాన్ని అందరికీ తెలియజేయాలని కామవరపుకోట మండలం నందు ర్యాలీ చేసి తదుపరి మానవహారం మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ కామవరపుకోట, తహసీల్దార్, కామవరపుకోట, స్టేషన్ హౌస్ అధికారి, తడికలపూడి పోలీస్ స్టేషన్, మండల విద్యాశాఖాధికారి, కామవరపుకోట, ఏ.పి.ఓ, , ఐ.సి.డి.యస్ సూపర్వైజర్లు, కామవరపుకోట మరియు తడికలపూడి క్లస్టర్స్, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, వెలుగు సి.ఏ లు మరియు మహిళలు పాల్గొనియున్నారు.

# కె కోట డిగ్రీ కళాశాలలోమాదకద్రవ్యాల నివారణ దినోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆ ద ్ ్వ ర్యం లో అంతర్జాతీయ "మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ప్రసంగిస్తూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తుని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు మాదక ద్రవ్యాల వినియోగం వలన సమాజంలో తలెత్తే దుష్పరిణామాలను గురించి వివరించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులంతా కలిసి అవగాహన ర్యాలీ తో పాటు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఎన్ ఎస్ ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ఎం ఉషారాణి, ధారావతు మల్లేష, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ , ఆఫీస్ సిబ్బంది తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ కంపెనీల దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడండి: సిపిఐ(యమ్.యల్) పొలిట్ బ్యూరో సభ్యులు శంకర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




సిపిఐ యంయల్ పార్టీ ప్రత్తిపాడు మండల కార్యాలయంలో మండల కార్యదర్శి లచ్చబాబు అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వి శంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రావు హాజరయ్యారు. ఈ సమావేశానికి హాజరైన మండల కమిటీ సభ్యులను ఉద్దేశించి శంకర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద అమెరికా ఇరాన్ పై బాంబు దాడులకు తెగబడిందని, తూర్పు మధ్య ఆసియా దేశాలపై అజమాయిషీ చెలాయించేందుకు డబ్బు ఆయుధాలు అందిస్తూ ఇజ్రాయెల్ ను వారిపై ఉసిగొల్పుతోందనీ, ఈ దాడులలో పసికందులు, మహిళలతో సహా వేల మంది ప్రజలు మరణిస్తున్నారనీ మరికొన్ని వేల మంది క్షతగాత్రులవుతున్నారనీ తెలిపారు. ఈ దాడులను మనందరం తీవ్రంగా వ్యతిరేకించాలని తెలిపారు.రాష్ట్ర కార్యదర్శి బంగార్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ పేరుతో అనేక మంది నాయకులను కార్యకర్తలను ముందస్తుగా నిర్బంధించి ఆ తర్వాత బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తుందని, ఈ హత్యలన్నిటిపై న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ కంపెనీల దోపిడీ వల్ల వారి ఒత్తిళ్ల వల్ల గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారనీ, వారి దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని, గ్రామీణ పేదలకు ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లతో భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించాలని మండల కార్యదర్శి ఎమ్ లచ్చబాబు తీర్మానం చేయగా కమిటీ సభ్యులు ఆమోదించి నిర్ణయాలు తీసుకున్నారు. ఇంకా ఈ సమావేశంలో రేచుకట్ల సింహాచలం, తాడి నాగేశ్వరావు, మాస రాజమణి చిన్నం అర్జునుడు, రాజల రత్నం, బీరా దేవతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 200 లీటర్ల కాపు సారా ని సీజ్ చేసి 4 గురు వ్యక్తు లను అరెస్ట్ చేసిన రౌతులపూడి పోలీసులు

ప్రజాభూమి రౌతులపూడి



కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ ఉత్తర్వులు ప్రకారం, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, ప్రత్తిపాడు సీఐ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో గురువారం ఉదయం రౌతులపూడి పోలీస్ స్టేషన్ ఎస్సైకి రాబడిన నాటు సారా అక్రమ తయారీ రవాణా కి సంబంధించి సమాచారం మేరకు రౌతులపూడి గ్రామ శివారు లో వై ఆర్ సి కాలువ వద్ద కొండప్రాంతం లో సుమారు 200 లీటర్ల నాటు సారా తో రౌతులపూడి గ్రామానికి చెందిన గొలుసు గోవిందు .పెంకే శ్రీను.నడిగట్ల శ్రీను . గంప యేసు అందరిదీ రౌతులపూడి గ్రామం వారిని తెలిపారు. వారిన్ని అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 200 లీటర్ల కాపు సారా ను స్వాదినం చేసుకొని, కేసు నమోదు చేయడం చేసారు .ముద్దాయిలను జ్యూడిసియల్ రిమాండ్ నిమిత్తం తుని కోర్ట్ నందు హాజరు పరిచారు.ఈ దాడి లో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాంబాబు కానిస్టేబుల్స్ రాఘవ, సుభాష్ చంద్ర బోస్ హెూమ్ గార్డ్ వెంకటేష్ పాల్గొన్నారు .

## అరుదైన జంటకు జన్మదిన శుభాకాంక్షలు: జంటగా జన్మదిన వేడుకలు

ప్రజాభూమి గండేపల్లి



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాషియర్, మరియు జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ సోదరుడు కృష్ణరాయపురం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్ ) నందు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్న తోటకూర .వి.వి. సత్యనారాయణ మరియు వారి శ్రీమతి సత్య వరలక్ష్మి ల జన్మదినం (జూన్ - 27 ) ఒకే రోజు కావడం విశేషం. ధర్మేచ,అర్ధేచ, కామేచ,మోక్షేచ,నాతిచరామి అని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసి ఏడడుగుల బంధంతో ది. 23-4-2004 న ఒక్కటైన ఈ జంట పెళ్లి రోజు వేడుకలు వలే ప్రతి సంవత్సరం వివాహ దినోత్సవ వేడుకలు జంటగా జరుపుకోవడం విశేషం. వీరిరువురి పుట్టిన రోజు ఒకే రోజు కావడం కాకతాళీయం అయినా అలా జంటగా ఒకే రోజు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని టి.వి.వి. దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. టి.వి.వి. సోదరులైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ,జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత టి. గంగాధర్, ఆదిత్య యూనివర్సిటీ సిబ్బంది వీరిరువురి కీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అరుదైన జంటకు మనమూ శుభాకాంక్షలు తెలుపుదాం..

## వృద్ధులకు, వికలాంగులకు రేషన్ బియ్యం పంపిణీ చేసిన డీలర్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచన మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న వయోజనులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం రేఖపల్లి గ్రామం వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ మండల వాణిజ్య విభాగపు అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్రావు మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులకు కూటమి ప్రభుత్వం ఇంటి వద్దకే రేషన్ సరుకులను అందిస్తుండటం చాలా సంతోషంగా ఉందని, కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ పులిసాహెబ్, ఇందారపు ప్రసాద్, రేషన్ డీలర్ జల్లారపు రాము తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి వల్ల సమాజానికి ఎంతో చేటు (ఎస్ఐ సంతోష్ కుమార్)



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గంజాయి వల్ల సమాజానికి ఎంతో చేటని, దాని నిర్మూలన అందరి బాధ్యత అని ఎస్ఐ సంతోష్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా గురువారం రేఖపల్లి గ్రామంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద నుంచి, జంక్షన్ వరకు స్థానిక పోలీసుల ఆద్వర్యంలో అవగాహనా ర్యాలీ, జంక్షన్లో మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ డ్రగ్స్ బాల్యాన్ని బలి తీసుకుంటున్నయని, మత్తులో పిల్లలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని అందుకే యువత భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఇటువంటి వాటి దరి దాపులకు వెళ్ళవద్దని అన్నారు. గంజాయి సాగు, రవాణా వంటి వాటితో సంబంధమున్న వారి ఆస్తులను జప్తు చేస్తామని, తగు శిక్షలకు గురువుతారని, గంజాయి స్మగ్లర్లకు గిరిజన గ్రామాల్లో ఆశ్రయం కల్పించడం నేరమన్నారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, అటవీ సిబ్బంది, విద్యార్థినిలు, స్థానిక యువత, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్య ప్రభ ఆధ్వర్యంలో సాగునీటి కాలువల పూడిగ తీతకి శ్రీకారం

**ప్రత్తిపాడు నియోజకవర్గం వ్యాప్తంగా సాగునీటి కాలువలు పుడిగ తీతకు2 కోట్ల 28 లక్షల రూపాయల నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం..**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తాగునీటి వనరుల కాలువలకు కూటమి ప్రభుత్వం సుమారు 2 కోట్ల 28 లక్షల రూపాయల కేటాయించినట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుకుల సత్యప్రభ గురువారం వెల్లడించారు. స్థానిక తిమ్మరాజు చెరువు ఆయకట్టు ప్రధాన కాలువల లో ఆమె పూడిక తీత కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుబ్బారాయుడు సాగర్ తిమ్మరాజు చంద్రబాబు నాయుడు సాగర్ పంపా ప్రాజెక్ట్ వంటి నీటి వనరుల నుండి రైతులకు సంబంధించిన పంట భూములకు చివరి ఆయకట్టు రైతు వరకు సాగునీటిని అందించడమే ధ్యేయంగా ఓటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యభామ తెలిపారు. రెండు కోట్ల 28 లక్షల రూపాయలు వ్యయం తో సాగునీటి కాలువల పూడికతీతలు మరమ్మత్తులకు పనులకు ప్రారంభోత్సవం చేసామని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ సందర్భంగా తెలిపారు. ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం నగర పంచాయతీలో తిమ్మరాజు చెరువు ఆయకట్టుకు నీ అందించే ప్రధాన సాగునీటి కాలువలకు, రూరల్ మండలం లో ఉన్న లింగంపర్తి లో సాగునీటి కాలువలకు 38 లక్షల రూపాయలతో చేపట్టనున్న మరమ్మతుల పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జనసేన నేత మేడిశెట్టి బాబి, స్థానిక నేతలు రైతులు, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను విస్మరించిందని సాగునీటి కాలంలో ఏర్పడ్డ పుడికి తీత ను పూర్తిగా విస్మరించిందని దీంతో కాలువ ల్లో కూడికలు పేర్కొని పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుకు సహకారం అందించడమే ధ్యేయంగా పనిచేస్తూ ఈ పూటకితీత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభం దశలో భాగంగా రైతులకు సాగుకు నీటి ఎద్దడి నివారణ దిశగా సాగునీటి కాలువలు మరమ్మత్తులకు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రత్తిపాడు మండలంలో గల సుబ్బారెడ్డి సాగర్ సాగినీటి కాలువలకు 66 లక్షలు రూపాయలతో మరమ్మతులు చేపట్ట నున్నామని. శంఖవరం మండలంలో పంపానది ప్రాజెక్ట్ ఆయకట్టు కి 53 లక్షల రూపాయలతో సాగినీటి కాలువలకు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి, నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, మండల టిడిపి అధ్యక్షుడు సూతి బూరయ్య, పెంటకోట మోహన్, నగర పంచాయతీ కౌన్సిలర్ ఎండగుడి నాగబాబు, మాజీ ఎంపీటీసీ బుద్ద ఈశ్వర రావు, కరణం సుబ్రహ్మణ్యం, పలివెల శ్రీనివాస్, జిగటాపు సూరిబాబు, ఎర్రవరం టిడిపి నాయకుడు బసా ప్రసాద్, పలువురు కూటమి నేతలు రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ చేపట్టిన ప్రత్తిపాడు సర్కిల్ పోలీసులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ పరిధిలో అవగాహన ర్యాలీ చేపట్టారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ అవగాహన ర్యాలీలో నాలుగు మండలాల పోలీస్ ఇన్స్పెక్టర్లు, యన్ సీ సీ,పలు కాలేజీల విద్యార్థినీ విద్యార్థుల పాల్గొన్నారు.ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్ వద్దు ఆరోగ్యం ముద్దు, డ్రగ్స్ ను తరిమికొడదాం యువతను కాపాడుదాం అంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం ఎస్సార్ సెంటర్ నందు మనవహారం చేపట్టారు. సీఐ సూర్య అప్పారావు ప్రతిజ్ఞ చేపట్టారు.ఏ ప్రయోజనం కోసం ఏ విధంగానూ చట్టవిరుద్ధమైన హానికరమైన మాదకద్రవ్యాలను తీసుకోమని హామీ ఇస్తున్నామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఏలేశ్వరం అన్నవరం రౌతులపూడి ఎస్ ఐ లు లక్ష్మీకాంతం, రామలింగేశ్వరరావు, శ్రీ హరి బాబు, వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు యన్ సీ సీ స్టూడెంట్స్, పాల్గొన్నారు.

## మంచినీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వరుపుల

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం పేరవరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాగురువారం కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపన చేశారు .కూటమి శ్రేణులతో కలిసి వాటర్ ట్యాంక్ నిర్మాణ ప్రాంతంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు సురక్షిత మైన త్రాగు నీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే సత్య ప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాపరమైన అంశాలపై యాప్షీ వీడియో కాన్ఫరెన్స్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(యాప్షీ) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్స్, రిజిస్ట్రార్స్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆచార్య కె. మధుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ఉన్నత విద్యకు సంబంధించిన అంశాలను చర్చించారు. బి.ఇడి. కళాశాలల అఫిలియేషన్ విధానాలు నిర్వహణ, నిబంధనలు, అనుబంధ రుసుము యొక్క తుది నిర్ధారణ, జిఎస్టీ చెల్లింపు స్థితులపై చర్చించారు. విశ్వవిద్యాలయాల ద్వారా అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్ సి ) ప్రతిపాదనల గూర్చి తెలిపారు. కళాశాలల యాజమాన్యాలు అనుబంధ విశ్వవిద్యాలయాలకు చెల్లించే కామన్ సర్వీస్ ఫీజుల వివరాలు తెలుసుకున్నారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు. గత మూడు సంవత్సరాలుగా 25శాతం కంటే తక్కువ అడ్మిషన్లతో పనిచేస్తున్న డిగ్రీ కళాశాలలకు నోటీసులు ఇవ్వాలన్నారు. అపార్ ఐడిలు మరింత వేగవంతం చేయాలన్నారు. 2024-25, 2025-26 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ సెట్ నిర్వహణకు సంబంధించిన అంశాలను చర్చించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పైన చర్చించిన అంశాలపై విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్షించారు.

## జులై 22 న పిఠాపురంలో జరుగు ఏఐఎఫ్టియు మహాసభలను జయప్రదం చేయండి.

**ఏఐఎఫ్ టు యు జిల్లా ఉమ్మడి అధ్యక్షులు కుంచె అంజిబాబు**

ప్రజాభూమి పిఠాపురం



అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య 34వ వార్షికోత్సవంలో భాగంగా జూలై 22 న పిఠాపురం లో జరుగు ఏఐఎఫ్ టు యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు పిలుపునిచ్చారు. పిఠాపురంలో స్థానిక సూర్యరాయ గ్రంధాలయం ప్రాంగణంలో ఏఐఎఫ్టియు మహాసభల కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కార్మికోద్యమ చరిత్రలో అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆవిర్భావం 1991 లో ఒక చారిత్రక ఆవశ్యకత సందర్భంలో జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగాల్లోని కార్మికులను ఐక్యం చేస్తూ కార్మికుల సమస్యలపై విరోచితంగా పోరాడుతుందన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భవన నిర్మాణ కార్మికులను, క్వారీ , సా మిల్లు, పారిశుద్ధ్య, ఇంటి పని వారు, మోటార్ , తదితర రంగాల్లోని కార్మికులతో యూనియన్ల నిర్మాణాలు చేసి, ఏఐఎఫ్ టు యు కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పోరాడుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ 4 లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని, దానికి వంత పాడుతూ మోడీ అడుగులో అడుగు వేస్తూ ఏపీలోనే చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలుస్తూ ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకి పెంచే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఇది దుర్మార్గమైన చర్యని దీనిని ఏఐఎఫ్ టు యు తరఫున తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం, నాలుగు లేబర్ కోడ్ ల రద్దు కోసం , కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ఉద్యమాల్ని తీవ్రపరిచే క్రమంలో గత జరిగిన ఉద్యమాల్ని సమీక్షించుకుని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కొనుటకు, కమిటీ నిర్మాణాన్ని పటిష్ట పరచడం కోసం ఏఐఎఫ్టీయూ 34వ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ జూలై 22, 2025 న పిఠాపురం సూర్యరాయ గ్రంథాలయ ప్రాంగణంలో ఏఐఎఫ్టీయూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలను విద్యార్థులు ,మేధావులు, అభ్యుదయవాదులు,ప్రజా కళాకారులు, పాల్గొని తమ సంఘీభావం తెలియజేయాలని, కార్మికులు , ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తమ సహాయ, సహకారాలు అందించి ఈ మహాసభలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు డి .నారాయణమూర్తి, మడికి సత్యం, గుడాల చార్లెస్, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య కన్వీనర్ బొచ్చ యేసు, ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వల్లూరి రాజబాబు, బి రమేష్, పిడిఎస్యు (వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ పి.ఓ .డబ్ల్యు( స్త్రీ విముక్తి ) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏఐఎఫ్టీయూ నాయకులు బల్ల సోమరాజు, ఏళ్లే సత్తిబాబు, గొర్ల శివ, వేగిశెట్టి గణేష్, కానూరి నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఆశ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

## వైద్య అధికారి శ్రీ వాణి

ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలం పుట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని పుట్లూరు వైద్యాధికారి శ్రీ వాణి తెలిపారు పుట్లూరు మండలం పుట్లూరు గ్రామం కు (పుట్లూరు సచివాలయం) కొండాపురం గ్రామం కు (అరకటవేముల సచివాలయం ) ఆశ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. ఈ పోస్టుల కోసం సంబంధిత సచివాలయ పరిధిలో ఉన్న పదవ తరగతి పాసైన మహిళలు దరఖాస్తులు చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు. 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు లోపు వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కావున దరఖాస్తు ఫారాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పుట్లూరు నందు 30వ తేదీ సాయంత్రం 2.00 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# నాటు సారాయిపై విస్తృతంగా దాడులు నిర్వహించండి

## ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నాటు సారాయిపై అధికంగా దాడులు నిర్వహించాలని తద్వారా సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దాలని అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, పుట్టపర్తి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నరసింహులు తెలి పారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎక్సైజ్ ప్రొహిబిషన్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను కూడా వారు పరిశీలించారు. నేడు నాటు సారా విక్రయాల వలన ఎంతోమంది కుటుంబాలను నష్టపోతు మృత్యుపాలు అవుతున్నారని, చట్ట ప్రకారం నాటు సారాయిని తుది ముట్టించాలని వారు ఆదేశిం చారు. అదేవిధంగా మద్యమును చట్ట ప్రకారమే విక్రయాలు జరగాలని, వేరే రకంగా జరిగితే కఠిన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. బ్రాందీ షాపులలో మైనర్ వాళ్లకు సరుకు అమ్మ రాదని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రమణి, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్బాషా, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు మంచి గుర్తింపును ఇస్తాయి: యువర్స్ ఫౌండేషన్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

సేవా కార్యక్రమాలు మంచి గుర్తింపును ఇస్తాయి అని యువర్ ఫౌండేషన్ వైకె శ్రీనివాసులు, గర్రె రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సహాయకులకు దాదాపు 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని వారు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి అన్నదాన కార్యక్రమానికి కీర్తిశేషులు ఎంవి. రమణప్ప, కీర్తిశేషులు ఆరోగ్యమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమం గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మాధవి మాట్లాడుతూ, యువర్స్ ఫౌండేషన్ వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టడం అనేది ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తోందని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం పట్ల ఆసుపత్రి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేతా లోకేష్, యువర్స్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులకు రేషన్ బియ్యం ఇంటి వద్దకే పంపిణీ

## తహసిల్దార్ సురేష్ కుమార్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ప్రభుత్వ ఆదేశాల మేరకు వృద్ధులకు, దివ్యాంగులకు, మంచానికి పరిమితమైన వారికి నేరుగా వాళ్ళ ఇంటి వద్దకే రేషన్ బియ్యము, చక్కెర పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా కొన్ని డీలర్ షాపులో తనిఖీ చేశారు. అనంతరం తహసీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 26 నుండి 30వ తేదీ వరకు ఐదు రోజులు పాటు జూలై నెల రేషన్ ఇళ్ల వద్దకే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన నియమ నిబంధనలు ఇదివరకే డీలర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. 65 సంవత్సరాలు దాటిన వారికి, మంచానికే పరిమితమైన వారికి మాత్రమే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. దాదాపు 4000 మంది కు ఈనెల 30వ తేదీ లోపల పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతినెల పై తెలిపిన వారు కాకుండా మిగిలిన వారందరూ కూడా 15వ తేదీ లోపు ప్రతి నెల లబ్ధిదారులు స్టోర్ల వద్దకు వెళ్లి, బియ్యము నిత్యావసరకులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ డి టి చెన్నకేశవులు, వీఆర్వో రవి శేఖర్ రెడ్డి, డీలర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రత ఉంచుట అందరి లక్ష్యం

## మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




పట్టణమును పరిశుభ్రతముగా ఉంచుట అందరి లక్ష్యము అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఉదయాన్నే పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న శానిటేషన్ను వారు ఆకిష్మకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో కూడా వారు పరిశీలన చేస్తూ శుభ్రత పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను వారు అధికారులకు సిబ్బందికి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు సమన్వయంతో పనిచేసి పట్టణ పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. కాలువల్లో ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, అనారోగ్య పాలు కాకుండా చూడాలని తెలిపారు. ప్రజలు కూడా ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడం, కాలువల్లో వేయడం వల్ల మురుగునీరు పోకుండా ఉండడం, దీనివల్ల దోమలు ఉత్పత్తి అయి అనారోగ్యాలు వస్తాయని తెలిపారు. సచివాలయ శానిటరీ కార్యదర్శులు అందరూ కూడా పట్టణ పరిశుభ్రత పట్ల ఆయా వార్డుల్లో ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా వేయాలని సూచించారు. చెత్తను ట్రాక్టర్ లేదా మున్సిపల్ లారీల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించాలని వారు శానిటరీ ఇన్స్పెక్టర్లకు సూచించారు. పట్టణ ప్రజల ద్వారా వార్డులలో ఫిర్యాదు అందితే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని అన్నా క్యాంటీన్లను వారు పరిశీలించారు. అన్నా క్యాంటీన్లో నిర్వహిస్తున్న పలు రికార్డులను వారు పరిశీలించారు. నేరుగా అన్నా క్యాంటీన్లో తింటున్న వారితో మాట్లాడి టిఫిన్, భోజనం నాణ్యతగా ఉందా? లేదా అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్నా క్యాంటీన్లలో కూడా పరిశుభ్రత ఎంతో అవసరమని వారు సిబ్బందికి సూచించారు. నాణ్యతగా ఉండే టిఫిన్ భోజనం ప్రజలకు వడ్డించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్సన్, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేద్దాం -డ్రగ్స్ కు బానిసలయితే జీవితాలు బుగ్గిపాలు

## - విజయం కోసం పట్టుదలతో కృషి చేయాలి
## - అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన కోసం సమైక్యంగా కృషి చేద్దామని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ప్రిన్సిపాల్ అనూరాధ అధ్యక్షతన జరిగిన సదస్సులో అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు బానిసలు కావడం వల్ల ఓవైపు శారీరక ఇబ్బందులతో పాటు మరోవైపు మానసికంగా కూడా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాలు ఉపయోగించే వారిలో వికృత చేష్టలు ఉంటాయని, అలాంటి వ్యక్తుల కదలికలపై కుటుంబ సభ్యులు కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాంటి వ్యక్తులను పునరావాస కేంద్రాలకు పంపించి సకాలంలో మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులు మన ఇంటి పరిసరాల్లో ఉంటే అలాంటి వారికి సరైన అవగాహన కల్పించాలన్నారు. హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో సైతం అలాంటి వారికోసం ఒక ప్రత్యేకమైన వార్డు ఉన్నట్లు తెలిపారు. బానిసలు కావడం అంటే కేవలం ఒక్క మాదకద్రవ్యాలకే పరిమితం కాదన్నారు. ఒకరి మీద ఆధారపడటం కూడా ఒక రకమైన బానిసత్వమేనన్నారు. విద్యార్థులు ఒకరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా విజయం వైపు పరుగులు తీయాలన్నారు. ఇందుకోసం పట్టుదల, క్రమ శిక్షణతో లక్ష్యసాధనకు కృషి చేయాలని, తద్వారా విజయం సులభతరం అవుతుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఇందులో భాగంగా విద్యార్థిని లతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది శ్రీనివాసరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సుదర్శన్, కళావతి, రవిచంద్ర, సంతోషి కుమారి, గురునాథ్, లోక్ అదాలత్ హేమావతి, లైజనింగ్ఆఫీసర్శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రభాకర్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ నుండి యువతి, యువకులను కాపాడుకోవాలి: స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



డ్రగ్స్ నుండి యువతి యువకులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో డ్రగ్స్ కు సంబంధించిన యువతను కాపాడుకోవడం ఎలా? అన్న కరపత్రాలను డీఎస్పీ హేమంత్ కుమార్ చేతులమీదుగా విడుదల చేశారు. అనంతరం డాక్టర్ బషీర్ మాట్లాడుతూ, యువత మత్తుకు బానిసై భవిష్యత్తును నేడు సమాజంలో నాశనం చేసుకుంటుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం దూర ప్రాంతాలలో కార్పొరేట్ కళాశాలలో, పాఠశాలల్లో డబ్బులు చెల్లించి చదివిస్తున్నారు. కానీ కొన్నిచోట్ల మాదకద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను బొగ్గుపాలు చేసుకుంటున్నారని తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నేటి యువతీ యువకులు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను గుర్తుపెట్టుకొని ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని తెలిపారు. తదుపరి డ్రగ్స్ అలవాటు పై ఆందోళన ఎందుకు? అడిక్స్ గుర్తించడం ఎలా?, దారి తీసే పరిస్థితులు ఏవి?, విముక్తి పొందడం ఎలా?, సమాజములో మనందరి బాధ్యతలు ఏమి అన్న వాటిని వారు వివరంగా తెలియజేశారు. డ్రగ్స్ అలవాటు పడిన వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారిని మార్చే ప్రయత్నం చేయాలి అని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా డ్రగ్స్ నియంత్రణపై ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ, అనుకోకుండా అలవాటయ్యే డ్రగ్స్ వల్ల యువతి యువకుల భవిష్యత్తు అంధకారమవుతోందని తెలిపారు. కుటుంబంలోని కొంతమంది పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడి తల్లిదండ్రులకు తీవ్ర మనస్థాపానికి గురిచేస్తుందన్నారు. ముఖ్యంగా 15- 24 సంవత్సరాలలోపు యువతనే టార్గెట్ చేస్తూ నగరాలలో పట్టణాలలో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారని తెలిపారు. తప్పనిసరిగా యువతి యువకులు తమ భవిష్యత్తును కాపాడుకోవడానికి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పందన హాస్పిటల్ డాక్టర్ రుతిక్, మేనేజర్ బాబా ఫక్రుద్దీన్, దిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ నాయకత్వంలో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు

## ధర్మవరం డివిజన్‌లో కొత్త కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనకు తొలి అడుగు
## రైతుల శ్రేయస్సు దిశగా శాస్త్రీయ వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట
## ప్రతి రైతు ఇంటిలో శాస్త్రీయ మార్గదర్శనం తీసుకొస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్
## మంత్రి నియోజక వర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రేరణ దిశానిర్దేశం సహకారంతో ధర్మవరం డివిజన్‌లో ఒక కీలకమైన అభివృద్ధి కార్యక్రమానికి బీజం పడింది. వ్యవసాయరంగాన్ని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు రైతులకు ఆధునిక శిక్షణా వనరులను అందించేందుకు సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం అప్పెరచేరువు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సూచనల మేరకు ప్రభుత్వం డా. వై.ఎస్.ఆర్ తోటగతి వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి డా.సి. మధుమతి (అసోసియేట్ డైరెక్టర్, రాయలసీమ జోన్, తిరుపతి) అధ్యక్షత వహించగా, సభ్యులుగా డా. కె. సుబ్రమణ్యమ, డా. ఎం. శివ ప్రసాద్, డా. ఎం. బాలకృష్ణ ఉండగా, వీరు గ్రామాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో గురువారం ఈ నిపుణుల బృందం అప్పెరచేరువు సమీపంలోని సర్వే నంబర్లు 96, 97, 63 లో కలిపి కేటాయించిన సుమారు 68 ఎకరాల భూమిని పరిశీలించారు. భూమి సారవంతత, నీటి వనరులు, రహదారి సౌలభ్యం, భౌగోళిక అనుకూలత వంటి అంశాలపై బృందం శ్రమతో కూడిన అధ్యయనం చేపట్టింది. భూమి నమూనాలు సేకరించి, శాస్త్రీయ పరీక్షల కోసం పంపించారు. ఈ పరిశీలన ఫలితాల ఆధారంగా కమిటీ జూలై 1, 2025 లోగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని, కేంద్ర స్థాపనకు తన సంపూర్ణ మద్దతును వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, గ్రామీణ రైతుల శాశ్వతమైన ప్రగతికి, శాస్త్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇది చారిత్రక అవకాశం ఇది మంత్రి సత్య కుమార్ యాదవ్ దూరదృష్టికి నిదర్శనం ఇలాంటి కీలక నిర్ణయాల ద్వారా గ్రామీణాభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని త్వరలోనే రైతులకు పెద్దదిగా లాభం చేకూరనున్నదని హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, ఎమ్మార్వో స్వర్ణలత, మండల సర్వే అధికారులు, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ రాయలసీమ జోన్ ఛైర్మన్ డా.సి.మధుమతి, డా. కె. సుబ్రహ్మణ్యమ్మ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా.ఎం.శివ ప్రసాద్, ప్రొఫెసర్ (హార్ట్) %జూ౧%, సీనియర్ సైంటిస్ట్ %ఆ% కెవికె అధిపతి డా. ఎం. బాలకృష్ణ, ఆర్టికల్చర్ ఏవో మురేశ్వరి, పర్ణంది, అధికారులు, బత్తలపల్లి మండల అధ్యక్షుడు భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు వీరనారప్ప, ప్రతాప్ రెడ్డి, సురేంద్ర నాయుడు, కావేటి మల్లికార్జున, చింతలపల్లి రమేష్, టీడీపీ నాయకులు గంటాపురం జగ్గు, సాంబ, మరియు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం ప్రాణం మీదికి తెచ్చింది:పథకం ప్రకారం మైదుగోళంలో రవి హత్య.

## మద్యం సేవిస్తుండగానే పదునైన ఆయుధంతో హత్య చేసిన వైనం.
## లేపాక్షి ఎస్సై నరేంద్ర వెల్లడి.

ప్రజా భూమి, లేపాక్షి





లేపాక్షి మండల పరిధిలోని మైదుగోళం గ్రామంలో వివాహేతర సంబంధంతో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పథకం ప్రకారం ఇద్దరు అన్నదమ్ములు కలిసి మరో వ్యక్తిపై కిరాతకంగా దాడి చేసి నరికి చంపిన సంఘటన అందరినీ కలచివేస్తుంది. లేపాక్షి ఎస్సై నరేంద్ర తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బోయ రవి అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన బోయ ఆనంద్ భార్యతో చనువుగా ఉండేవారన్నారు. అదేవిధంగా ఆనంద్ తమ్ముడు గోవిందు మృతుడు రవి అన్న భార్యతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం మృతుడు రవి గోవిందును హెచ్చరించడం జరిగిందన్నారు. దీంతో రవిని ఏదో విధంగా తప్పించాలని పథకం ఆలోచించారు. మంగళవారం రాత్రి మద్యం సేవించేందుకు మైదుగోళం గ్రామ సమీపంలోని కురుబలింగప్ప పొలంలోకి వెళ్లారు. మద్యం మత్తులో ఉన్న రవి పై పదునైన ఆయుధాలతో దాడి చేసి మొండెంనుండి తల వేరు చేయడం జరిగిందన్నారు. అక్కడినుండి మృతదేహాన్ని మరి కొంత దూరంలో ఉన్న గుంతలో ఉన్న బండపై పడేసి తలను సంచిలో చుట్టి రాళ్ల మధ్య పెట్టడం జరిగిందన్నారు. హత్య జరిగిన స్థలం గుర్తుపట్టకుండా పారలతో మట్టిని పెకలించి వేశారన్నారు. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా గ్రామానికి వెళ్లడం జరిగింది అన్నారు. మృతుడి తండ్రి అశ్వర్థప్ప తన కుమారుడు కనిపించడం లేదని లేపాక్షి పోలీస్ స్టేషన్లో మ్యాన్ మిస్సింగ్ కేసు పెట్టడం జరిగిందన్నారు. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో కొన్ని ఆధారాలతో పోలీసులు మిస్సింగ్ కేసును చేదించారన్నారు. రవి మృతదేహం ఉన్న ప్రదేశాన్ని కనుగొని గురువారం ఉదయం ఆ ప్రదేశంలోనే విచారణ చేపట్టడం జరిగిందన్నారు. ఆనంద్, గోవిందు హత్యకు ప్రధాన కారకులని తేలడంతో వారిపై హత్య కేసును నమోదు చేయడం జరిగింది అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మైదుగోళం ఆనంద్, గోవిందులపై హత్యా కేసును నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కాలభైరవస్వామి ఘనంగా అమావాస్య పూజలు-భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

## పెద్ద ఎత్తున అన్నదానం



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ స్వయంభు కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీ పో త్స వా న్ని ప్రారంభించి పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో త ర లి వ చ్చి . దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడికాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి అంతా మంచి జరుగు

## తాళ్లపకలోని శ్రీ చెన్నకేశవస్వామి శ్రీ సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రాల ఆవిష్కరణ

**బ్రహ్మోత్సవాల గోడపత్రాలను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు. జులై 6 నుండి 15వ తేదీ వరకు వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు**



**ప్రజా భూమి ఒంటిమిట్ట:** తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సిద్ధేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రాలను టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు ఆవిష్కరించారు ఈ సందర్భంగా తిరుమలలోని చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో గురువారం టిటిడి అదనపు హెచ్ వెంకయ్య చౌదరి తో కలిసి ఆవిష్కరించారు బ్రహ్మోత్సవాలలో భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు అన్నమయ్య జిల్లా శ్రీ చెన్నకేశవస్వామి శ్రీ సిద్దేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 6 నుండి 15 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి ఈ రెండు ఆలయాల బ్రహ్మోత్సవాలకు జులై 5వ తేదీ అంకురాలపన జరుగుతుంది శ్రీ చెన్నకేశవ స్వామి వారి వాహన సేవలు జూలై 6న ఉదయం 9 నుండి 10 గంటల మధ్య సింహ లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు పామవుతాయి రాత్రి శేష వాహన సేవ నిర్వహిస్తారు జులై 7న ఉదయం పల్లకి సేవ రాత్రి హంస వాహనం జూలై 8న ఉదయం పల్లకి ఉత్సవం రాత్రి సింహవాహనం జూలై 9న ఉదయం పల్లకి ఉత్సవం రాత్రి హనుమంతు వాహనంపై స్వామివారి భక్తులకు కనువిందు చేస్తారు జూలై 10న ఉదయం మోహిని అవతారం గరుడ సేవ నిర్వహిస్తారు జూలై 11వ తేదీ సాయంత్రం 6 నుండి ఆర్జిత కళ్యాణోత్సవం జరుగుతుంది అదే రోజు రాత్రి 8:30 గంటలకు గజ వాహనంపై స్వామివారు విహరిస్తారు జూలై 12న సాయంత్రం 6 గంటలకు రథోత్సవం జూలై 13 రాత్రి పర్వేట ఉత్సవం జూలై 14న ఉదయం 10 15 నిమిషాలకు త్రిశూల స్నానం నిర్వహిస్తారు అదే రోజు సాయంత్రం 6 గంటలకు బ్రహ్మోత్సవాలు ఉన్నాయి బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు ఆధ్యాత్మిక భక్తి గీత కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ నగేష్ బాబు ప్రశాంతి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి- ఎస్సై. తిరుపాల్ నాయక్







**ప్రజాభూమి, వేంపల్లె**

విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన భవిష్యత్తు సుఖము కాగలదని ఎస్సై. తిరుపాల్ నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడానికి అవగాహన కల్పించడంతో పాటు, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. నాగేంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో కలిగే దుష్ఫలితాల గురించి యువతి యువకులకు అవగాహన కల్పించడం మన బాధ్యతని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాల రహిత సమాజానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ కే. సతీష్ ఐక్యూఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ సమాజంలో జరిగే కొన్ని ఉదాహరణల ద్వారా మత్తుపదార్థాల నిర్మూలనకు నడుము కట్టాలని వివరించారు. అనంతరం పట్టణ పురవీధుల గుండా ర్యాలీ ప్రదర్శన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి గెలుపు కు ప్రత్యేక దృష్టి

**- రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్**



**ప్రజాభూమి, జమ్మలమడుగు**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ప్రత్యేక దృష్టి సారించి తెలుగు దేశం పార్టీ అత్యంత మెజార్టీ తో గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడుగు పట్టణ టిడిపి పరిశీలకులు మేదర రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలో నిర్వహించిన అబ్జర్వర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో నిర్వహించిన టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ భూపేస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు నియోజకవర్గం పరిశీలకులు, క్లస్టర్ లు, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నగిరి గుట్టకు చెందిన అంకాల్ కు వైకాపా నాయకులు ఆర్థిక సాయం



**ప్రజాభూమి, పులివెందుల**

నగిరిగుట్ట 25 వ వార్డులో నివాసముంటున్న అంకా ల్ అనే నిరుపేదకు మాజీ చైర్మన్ రసూల్, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఇరికిరెడ్డి వీరారెడ్డి, చేనేత సంఘ ప్రధాన కార్యదర్శి ఈశ్వర య్య, మాజీ కౌన్సిలర్ నూరుల్లా లు 20వేల రూపా యలు ఆర్థికసాయాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అంకాల్ కు ఇద్దరు కుమార్తెలు, ప్రియా, అనూష లు ఉన్నారు. పెద్ద కుమార్తె ప్రియా పెట్రోల్ బంకులో పనిచేస్తూ ఇటీవల కాలంలో మృతి చెందింది. ఈ విషయాన్ని వార్డు కౌన్సిలర్ మల్లికార్జున, బాల అశ్వర్థ రెడ్డి , మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చలపతి, రాజేష్, మాజీ కౌన్సిలర్ వెంకటపతి, చలపతి లు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న వైకాపా నాయకులు వారి నివాసానికి వెళ్లి ఆమె ను పరామర్శించి 20000 రూపాయలు ఆర్థిక సాయం ని అందజేశారు.

## సాయినాధునికి ప్రత్యేక పూజలు-అన్నదాన కార్యక్రమం

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపం లో కొలువై ఉన్న మొట్టమొదటి షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోం దని తెలియజేశారు .అనంతరం భక్తులకు అన్నదా న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా నోట్ బుక్కులు పంపిణీ

**విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి**





**ప్రజాభూమి ఒంటిమిట్ట:**

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఒంటిమిట్ట మండలాధ్యక్షురాలు నల్ల గొండు లక్ష్మీదేవి విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు గురువారం ఒంటిమిట్ట మండలం రాచగుడిపల్లె మోడల్ స్కూల్లో తమ సొంత నిధులతో రాజగుడుపల్లి పల్లె,నందనగర్, సీతాపురం, రాచపల్లి, మారుమూల ప్రాంతమైన కుడుమలూరు, గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న150 మంది విద్యార్థులకు 13 రకాల వస్తువులతో నింపిన బ్యాగును ఉచితంగా కిట్లు ఎంపీపీ దంపతులు నల్లగొండ లక్ష్మీదేవి, నల్లగొండ వెంకటసుబ్బారెడ్డి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ నల్లగొండు లక్ష్మీదేవి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి కలెక్టర్ డాక్టర్ ఇంజనీర్ వంటి ఉన్నత పదవులను అలంకరించాలని కోరారు ఎంపీ ప్రతినిధి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదివే పిల్లలకు అవసరమైన పుస్తకాలు అందిస్తే విద్య అభివృద్ధికి సహాయపడుతుంది ప్రతి విద్యార్థి మెరుగైన భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు బ్యాగులు యూనిఫారం ఉచితంగా అందించినప్పటికీ నోట్ బుక్స్ వంటి అవసరాలు పిల్లలు మరియు వారి తల్లిదండ్రులపై భారం అయ్యే సందర్భాలు ఉన్నాయని అలాంటి సమయంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమ సొంత డబ్బులతో పేద పిల్లలకు 13 రకాల వస్తువులతో కూడిన నోట్బుక్కులు అందజేసు_న్నామని ఇలా అందజేయడంలో ఎంతో ఆత్మ తృప్తి కలుగుతుందని ఆయన అన్నారు స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు పాఠశాల రప్పించి బడిమానకుండా ఉండేందుకే మధ్యాహ్న భోజనం తోపాటు పాఠ్యపుస్తకాలు బ్యాగులు నోట్ బుక్కులు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నప్పటికీ ప్రతి చిన్నారి విద్యా హక్కు సమానంగా ఉండాలి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు ప్రాథమిక విద్యా అవసరాలు కూడా తల్లిదం డ్రులకు భారంగా మారకూడదు అంటే ఇలాంటి దాతలు మంచి మనసు ఉన్నవారు మరి ఎంతోమంది ముందుకు వచ్చి పేద విద్యార్థులను ఆదుకోవాలని ఆయన అన్నారు, ఒంటిమిట్ట తాసిల్దార్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో ఉన్నత పదవులు అలంకరించి గౌరవం లభిస్తుందన్నారు ఇప్పుడు మేము చెప్పే ప్రతి మాట మీ భవిష్యత్తుకి పెట్టుబడి మీరు బాగా చదివితేనే మన గ్రామం మండలం అభివృద్ధి చెందుతుంది ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి అని అన్నారు ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సేవాగుణం అలవర్చుకొని సాటివారికి సాయబడాల న్నారు ఎంఈఓ లో వెంకటసుబ్బయ్య ప్రభాకర్ రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల దీటుగాప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందన్నారు ప్రైవేట్ పాఠశాలలకు తల్లిదండ్రులు పిల్లలను పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కోరారు ఈ సందర్భంగా ఎంపిపి దంపతులను ఘనంగా సన్మానిం చారు ఈ కార్యక్రమంలో రాచగుడి పల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి ఉపాధ్యాయులు శ్రీనివాసులు వీణ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సరైన సదుపాయాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఎంఈఓ కు వినతి పత్రం అందజేసిన( ఏఐఎస్ఎ) విద్యార్థి సంఘం నాయకులు**




**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన సదుపాయాలు లేవని, అటు వంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాల ని ఏఐఎస్ఏ జిల్లా అధ్యక్షుడు సి.దినేష్ కుమార్ , పులివెందుల పట్టణ అధ్యక్షుడు ఎల్.నరేష్ లు ఎంఈఓ 2 రామానాయుడు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని పాఠశాలల్లో పిల్లలకి చదువు చెప్పడానికి సరైన తరగతి గదులు లేవని, విద్యార్థులు ఆడుకు నేందుకు ఆట స్థలం, పిల్లలు ఉండే హాస్టల్ లో సరైన సదుపాయాలు ,తినే భోజనం కూడా సరిగా లేదన్నారు. ఇటువంటి స్కూల్స్ కి హాస్టల్స్ కి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు అని వారు ప్రశ్నించారు. విద్యార్థులకి కనీస స దు పా య ా ల ు కల్పించకుండా ఉన్న ఈ ప్రైవేట్ స్కూల్స్,కార్పొరేట్ స్కూల్స్ పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఎటువంటి సదుపాయాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకో వాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్ర మాలు చేబడతామని వారు తెలిపారు.

## ఒక క్షణం మత్తు కోసం జీవితాలను పాడు చేసుకోవద్దు

**మత్తును వదలండి.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి**

**ఆర్డిఓచిన్నయ్య,,డిఎస్పి మురళి నాయక్**





**ప్రజాభూమి, పులివెందుల**

ఒక క్షణం మత్తు కోసం జీవితాలను పాడు చేసుకో వద్దని, మత్తును వదిలి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆర్డీవో చిన్నయ్య, డి. ఎస్. పి బొకే మురళి నాయక్ లు యువతకు సూచించా రు. గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దినోత్సవం సందర్భంగా డి. ఎస్. పి ఆధర్యంలో స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద మత్తు పదార్థాలు వాడకంపై కలిగే నష్టాలను ప్రజలకు వివరించేం దుకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ముందుగా డి. ఎస్. పి మురళి నాయక్, సిఐలు చాంద్ బాషా, రమణ, నరసింహులు, ట్రాఫిక్ సీఐ హాజీవల్లి, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డిలు ఎస్సైలతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి పూలంగళ్ళ వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డిఓ చెన్నయ్య తహశీల్దార్ నజీర్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు. అనంతరం ఆర్డిఓ, డిఎస్పీలు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి పోకూడదని, గంజాయి, మద్యం,కోకాయిన్ ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. పిల్లలను ముఖ్యంగా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నా రు. కళాశాలకు వెళ్లే విద్యార్థుల కదలికల పట్ల నిఘా ఉంచి పిల్లలలో మార్పు తెచ్చేందుకు తల్లిదండ్రులు కూడా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మత్తు పదార్థాలు సేవించే విద్యార్థులపై తోటి విద్యార్థులు ఫిర్యాదు చేసి అటువంటి వారికి దూరంగా ఉండాలన్నారు. మద్యం మత్తులో చిన్నారులపై కూడా అత్యాచా రాలు చేస్తున్న ఘటనలు ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో చోటు చేసుకోవడం చాలా బాధాకర మన్నారు. మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు జరిపే వారిపై పోలీసులు గట్టి నిగా ఉంచామని ప్రజలు కూడా పోలీసులకు సమాచారం అందించా లని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలోని ఎస్ఐలు పోలీసులు ప్రజలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా పనిచేయాలి డి ఐ ఓ

**ప్రజాభూమి వార్తకు స్పందన- స్పందించిన అధికారులు**



**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న రేణుక తన కుమారుని ఎంత కష్టమని స్టేలిన్ రెండు నెలల కిందట పదో నెల వేసే వ్యాక్సిన్ ఏఎన్ఎం ఇంటి దగ్గరికి వచ్చి ఇంజక్షన్ వేయడంతో చేయి వాపు వచ్చి రెండు నెలలు అయినా వాపు తగ్గలేదని **ప్రజాభూమి** దినపత్రికలో బుధవారం వార్త ప్రచురణ కావడంతో గురువారం డి ఐ ఓ ఉమామహేశ్వర్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో ఖాజామహమ్మద్దీన్, లు నగిరిగుట్ట లోని అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ స్నేహ ప్రత్యూష తో కలిసి ఆమె నివాసానికి వెళ్లి జరిగిన విషయాన్ని ఆమెను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తంగా పనిచేయాలన్నారు. ఇంజక్షన్లు వేసేటప్పుడు చాలా జాగ్రత్తలు పా టి ం చా ల న్నా ర ు . పిల్లవానికి చెయ్యి లోపల చీము పట్టిందని తెంపు పెట్టి చికిత్స ని ర్వ హి స్తా మ న్నా ర ు . ఏఎన్ఎం ప్రభుత్వ ఆసుపత్రికి వెంట తీసుకొనిరావాలని ఆమెకు సూచించారు. అజాగ్రత్తగా పనులు చేస్తే చర్యలు తప్పమన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ప్రజాభూమి విలేఖరి కి శామ్యూల్, రేణుక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బెయిల్ పై విడుదలైన మైనర్ బాలురులను పరామర్శించిన మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి




**ప్రజాభూమి, పులివెందుల**

ఇటీవల పులివెందుల లో టీడీపీ తోరణాలు తొలగించారనే నెపంతో హత్యాయత్నం కేసు నమోదు చేసి జువైనల్ హోమ్ జైల్ కు పంపిన మైనర్ బాలురు మంగళవారం సాయంత్రం బెయిల్ పై విడుదల అవ్వడంతో వైఎస్సార్సీపీ నాయకులు మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ లు వారి నివాసానికివెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా వారి తల్లి తండ్రులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మైనర్ బాలురకు తగిన న్యాయ పరంగా అన్ని విధాలుగా సహాయం అందిస్తామని , చదువు మీద ధ్యాస పెట్టి ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు, కార్యక్రమం లో కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, విద్యార్థి విభాగం నాయకుడు జస్వంత్ రెడ్డి, వైఎస్సార్సిపి నాయకులు కిరణ్, మోట రామచంద్ర, రాజశేఖర్ , విష్ణు, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ



**ప్రజా భూమి పోరుమామిళ్ల :**

కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో గురువారం (యాంటీ డ్రగ్ అబ్యూస్ ర్యాలీ) మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో అవగాహన కల్పించడానికి ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది సమాజంలో మాదకద్రవ్యాల నివారణకు, వాటి నుంచి యువతను దూరంగా ఉంచడానికి ఉద్దేశించిన ఒక ముఖ్యమైన సామాజిక చొరవతో ప్రజల్లో చైతన్యం నింపేలా, పోలీసులు, డాక్టర్లు, ప్రభుత్వ అధికారులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, ప్రజా సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం పోరుమామిళ్ల టౌన్ లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలపడమైనది. పోరుమామిళ్ల పట్టణంలోని జూనియర్ కాలేజీ నుండి అంబేద్కర్ సర్కిల్ వర్క్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు శ్రావణి హాస్పిటల్ నందు. ఉచిత మెడికల్ క్యాంపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పరిసర ప్రాంత మహిళలకు శుభవార్త.ప్రతి నెల జరిగే నాలుగవ శుక్రవారం ఉచిత క్యాంపులో భాగంగా ఈనెల 27వ తేదీ అనగా శుక్రవారం శ్రావణి హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు మరియు మహిళలకు ఉచిత మెడికల్ క్యాంపు కలదు. ఈ ఉచిత క్యాంపు నందు ఉచిత ఓపి తో పాటు స్కానింగ్ ఉచితంగా చేయబడును. అదేవిధంగా ఫ్రీ క్యాంపులో బుక్ చేసుకున్న గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్ మరియు నార్మల్ డెలివరీ కి అయ్యే ఖర్చులో 30% తగ్గించబడును. కావున మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు..డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ శ్రావణి హాస్పిటల్ మార్కాపురం..ఫోన్.నెంబర్..08596 222550,

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం వికాసిత్ ,భారత్ లో భాగంగా కంభం టౌన్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా కరపత్రంలో పంచడం జరిగినది పదకొండు సంవత్సరాల పాటు ఎటువంటి మచ్చ లేకుండా ఎటువంటి స్కాములు లేకుండా సుపరిపాలన అందించి మన ప్రియతమ నేత భారత ప్రధానినరేంద్ర మోడీ కి భారతీయ జనతా పార్టీకి జై అంటూ భారత మాతకు జై అంటూ.నినాదాలతో ఆ ప్రాంతంమారు మోగిపోయింది కార్యక్రమం పాల్గొన్నవారు భారతీయ జనతా పార్టీలో పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శాసనాల సరోజిని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతర క్రిష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు జిల్లా సెక్రటరీ చిన్నయ , కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాదంమనోహర్ మరియు బాదం కిషోర్ .పాల్గొన్నరు.

## కలుజువ్వలపాడు జవహార్ నవోదయ-2లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

ప్రజాభూమి మార్కాపురం



తర్లుపాడు మండలం, కలుజువ్వలపాడు ప్రాంతంలోని జవహార్ నవోదయ విద్యాలయం-2 లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన 6వ తరగతి ప్రవేశాలకుదరఖాస్తులుస్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రవేశ పరీక్షకు సంబంధించి పత్రిక ప్రకటన విడుదల చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీ వారాహీదేవీ నవరాత్రులు ఉత్సవాలు





ప్రజా భూమి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో గురువారం మొదటి రోజు శ్రీ వారాహీ దేవి నవరాత్రులు ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి మొదటిగా కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహా స్వాముల వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో వేడుకగా జరిగింది ఉదయం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నడిచే కాలభైరవ స్వరూపులు జగద్గురువుల వారి ప్రత్యక్ష సన్నిధిలో పరమపూజ్య శ్రీ మాతాజీ వారి కరకమలములతో 500 మంది భక్తులకు శ్రీ వారాహీ దీక్షనిర్వహించారు. మొదటిరోజు 5000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 39 లక్షల 02వేల 291 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే . కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ప్రారంభం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని మణే సముద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్వర్థ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం నుండి జూలై 10వ తేదీ వరకు ఉచిత నట్టల నివారణ మందును గొర్రెలు, మేకలకు వేయడం జరుగుతుందన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దారులు తప్పనిసరిగా ఈ మందును వేయించాలన్నారు. తద్వారా వాటికి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా వేస్తున్న నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి ప్రాంత పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సోమనాథ్, చలివెందల పశువైద్యాధికారి రాధిక, జూనియర్ వెటర్నరీ అధికారి అశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం పైన బురద చల్లడం మానుకో

**మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి చురక**

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే, బురద చల్లడానికి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నాలు ఇకనైనా మానుకోవాలని గట్టిగా చురకను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో దౌర్జన్యాలు కబ్జాలు అక్రమ కేసులతో ప్రజలు విసిగిపోయడంతోనే ఎన్డీఏ ప్రభుత్వానికి స్వాగతం పలకడం జరిగిందన్నారు. అతి ఘోరంగా ఓడిపోయి 11 సీట్లకు పరిమితం చేసిన జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి రావడం లేదని గట్టిగా హెచ్చరించారు. ఇటీవల పల్నాడు జిల్లా సత్తెనపల్లి జగన్ పర్యటనలో ఆయన సొంత కార్యకర్త సింగమయ్య అనే వ్యక్తి కారు కిందపడి మృతి చెందిన కూడా కనికరం లేకపోవడం దారుణము కాదా? అని వారు ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం ఇష్టానుసారంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రమంతా అప్పుల పాలు చేసి నిరుద్యోగాన్ని, పేదరికాన్ని తప్పుదోవ పట్టించడం నిజం కాదా అని వారు తెలిపారు. రాష్ట్రాన్ని దోచుకోవడమే తప్ప అభివృద్ధి చేసింది లేదని వారు దుయ్యబట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రతిపక్ష పార్టీల నాయకులపై కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టడం నిజం కాదా అని మరోసారి వారు గుర్తు చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం సంవత్సరం పూర్తి అయిన సందర్భంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. పరిశ్రమలను తేవడం ఉపాధి కల్పించడం ఇంక జరుగుతూనే ఉందని వారు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశరవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, పేద ప్రజల కుటుంబాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనునిత్యం కృషి చేస్తున్నారని తెలిపారు.అంతే కాకుండా వైయస్సార్సీపి ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను నేడు కూటమి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ రాష్ట్రంలోని 12 గిరిజన ప్రాంతాలలో సిసి రోడ్లు,బిటి రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి సహకరించాలే తప్ప,బురద జల్లడం, ఇష్టారాజ్యంగా మాట్లాడడం ఇకనైనా మానుకోవాలని, ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో గట్టి దెబ్బ గా మిమ్మలను ఓడించడం జరిగిందని తెలిపారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు వారు స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.

## ఎస్పీ బాలసుబ్రమణ్యం కు ఘన నివాళి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల లో గురువారం గాన గంధర్వ ఎస్పీ బాలసుబ్రమణ్యం ఘనంగా నివాళులర్పించారు. బాలసుబ్రమణ్యం 79 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, టిడిపి నేత గ్రీన్ పార్క్ నాగరాజు పూలమాలు వేసి నివాళు లర్పించారు. స్వరనీరాజన బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడిగా, సంగీత దర్శకుడు, నటుడు, టెలివిజన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారన్నారు. అదే విధంగా తెలుగు, తమిళం, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడారని పేర్కొన్నారు. సినిమాల్లోనే కాక టి.వి రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ గాయకులను పరిచయం చేశారని, ఇవే కాకుండా ఈటీవీలో ప్రసారమైన స్వరాభిషేకం లాంటి కార్యక్రమాల్లో తన గానాన్ని వినిపించారని కొనియాడారు. ఆయన సేవలకు కేంద్ర ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారాన్ని, పద్మ భూషణ్ పుర స్కారాలు దక్కాయ న్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి 25 సార్లు వివిధ విభాగాల్లో నంది పురస్కారం అందుకున్నారని, మరణానంతరం కేంద్ర ప్రభుత్వం ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రకటించిందని తెలిపారు. విద్యార్థులు కూడా క్రీడా, కళా స్ఫూర్తి పెంపొందించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ. గంగప్ప, ఎంజీఎం హెచ్.ఎమ్. రంగనాయకులు, అధ్యక్షులు రామలింగప్ప, దయానంద్, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం స్వరనీరాజన బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి-ఘనంగా ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వార్షికోత్సవం

**-మతం మారిన దళితులందరిని సమానంగా చూడాలి**
**-ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గతంలో తరహాలానే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించడంతోపాటు మతం మారిన దళితులందరిని సమానంగా చూడాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగేంద్ర కుమార్ కోరారు. గురువారం హిందూపురం పట్టణంలోని సీ అండ్ ఐ జి మిషన్ చర్చిలో 29వ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని సింగిల్ ఎజెండాతో 29 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయ రాజు నాయకత్వంలో ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. బౌద్ధ, సిక్కు దళితులకు ఎస్సీ హోదా కొనసాగించినట్లే క్రైస్తవ, ఇస్లాం స్వీకరించిన దళితులకు కూడా ఎస్సీ హోదా కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంలో ప్రధాన మంత్ర నరేంద్ర మోడీ నాయకత్వంలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించే తీర్మానం చేసి తక్షణమే అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. పీడిత, అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాస్టర్లు, క్రైస్తవ నాయకులు ప్రపంచ, దేశ, రాష్ట్ర శ్రేయస్సు, శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ క్రిస్టియన్ లీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎస్.సూర్యప్రకాష్, సంఘ పాస్టర్ రెవరెండ్ డాక్టర్ పి.స్టీఫెన్ రాజ్, కోశాధికారి సాల్మన్ రాజ్, బోర్డు సభ్యులు అరుణ్ కుమార్, దేవరాజ్, ఆంజనేయులు,రూబేన్, డేవిడ్, డ్యానియెల్, శ్యామ్ బాబు, జిల్లా మరియు యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేద్దాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిఐటియూ ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సమ్మె సన్నాహకంలో భాగంగా గురువారం సివిల్ సప్లై కార్మికులను కలిసి సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున ధరలు పెంచుతూ, కార్మికులకు వ్యతిరేకంగా పని గంటలు పని భారం పెంచేశారని పేర్కొన్నారు. కార్పొరేట్ల లాభాల కోసం కార్మికులకు ఉన్న చట్టాలను మార్చేస్తూ సవరణ చేయడం జరిగిందన్నారు.29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేవలం నాలుగు లేబర్ కోడ్స్ ను యాజమాన్యాలకు అనుకూలంగా తీసుకురావడం జరిగిందని తెలిపారు. బ్రిటిష్ కాలంలోనే కార్మిక నాయకులు ప్రాణ త్యాగాలు చేసి అనేక చట్టాలు కార్మికులకు తీసుకురావడం జరిగిందని, ఆ చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ల లాభాల కోసం కార్మికులను బానిసలుగా చూడడం దుర్మార్గమైన విషయమని, దీన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు జూలై 9వ తేదీ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సిఐటియు పట్టణ కన్వీనర్ వి.ఆర్ రాము, సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి రాందాసు, హిందూపురం సివిల్ సప్లై యూనియన్ కార్యదర్శి శ్రీరాములు, నాయకులు నారాయణ, మురళి వెంకటేష్ మూర్తి ప్రసాద్, కృష్ణమూర్తి, కెర్రి స్వామి, నాగరాజు, రామాంజి పాల్గొనగా వీరికి మద్దతుగా ప్రీకాట్ బి యూనియన్ కోశాధికారి నందీశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెషనల్ & ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం లోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు పాత్ర తదితర అంశాల పట్ల అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మార్కాపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం. వెంకట రెడ్డి కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, విద్యార్థులు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుంచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేయరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారుజీవితాన్నినిర్మించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్ అడిక్షన్ నుండి బయట పడాలంటే వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, డి-అడిక్షన్ సెంటర్లో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయటం వంటివి చేస్తామని తెలిపారు.

**మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని మార్కాపురం ఎక్సైస్ సీఐ**

హెచ్చరించారు. ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.తదుపరి కాలేజీ రోడ్డు వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింద ఈ కార్యక్రమంలో మార్కాపురం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం. వెంకట రెడ్డి, ఎస్సై ఎం వి. గోపాలకృష్ణ, మరియు స్టేషన్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641, Cell :9110780469/ 9502116677